ప్రజాశక్తి
మంగళవారం 9 డిసెంబర్ 2025 8 పేజీలు




గుంటూరు పల్నాడు

కంటైనర్‌ను కనుసైగతో ఆపి

- రవాణాశాఖాధికారి అవతావరమెత్తిన ఎఎస్ఐ కుమారుడు
- బీటెక్ విద్యార్థుల దుర్మరణంపై పోలీసుల ప్రత్యేక దర్యాప్తు




సిసి టీవీలో రికార్డయిన ప్రమాద దృశ్యం.. నిందితుడు వెంకట రాయుడు (ఇన్‌సెట్‌లో)

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి/చిలకలూరిపేట

చిలకలూరిపేటలో గణపవరం బైపాస్‌పై ఈ నెల 4న ఘోర ప్రమాదం జరిగి ఐదుగురు బిటెక్ విద్యార్థులు దుర్మరణం పాలైనట ఘటన వెనుక ఒక పోలీసు అధికారి కుమారుని పాత్ర ఉన్నట్టు పోలీసుల దర్యాప్తులో నిర్ధారణైనట్లు తెలిసింది. నరసరావుపేటలో పనిచేస్తున్న ఎఎస్ఐ కుమారుడు వెంకటనాయుడు రవాణా శాఖ అధికారి పేరుతో కొంత కాలంగా అనుచర గణాన్ని ఏర్పాటు చేసుకుని వాహనదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఈ ఘటనపై విచారణ జరపాలని ఉన్నతా ధికారులను కోరారు. ఒంగోలు వైపు వెళ్తున్న కంటైనర్ వాహనాన్ని ఎఎస్ఐ కుమారుడు నిలుపుదల చేయడం, డ్రైవర్‌తో మాట్లాడు తుండగా సిసి టీవీలో రికార్డు అయింది. ఆగిఉన్న కంటైనర్ వాహనం వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. కంటైనర్ వాహనం అక్కడ ఆగి ఉండకపోతే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

కంటైనర్‌ను ఆపిన వెంకట నాయుడును అధికారుల అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. అయితే తాను కంటైనర్‌ను ఆపడం నిజమే అయినా డబ్బులు డిమాండ్ చేయలేదని, తాను రవాణా శాఖాధికారినని డ్రైవర్‌కు చెప్పలేదని కూడా ఆయన వాదిస్తున్నట్టు తెలిసింది. కంటైనర్ డ్రైవర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. వెంకట నాయుడు బ్రేక్ ఇన్‌స్పెక్టర్ అవతారం ఎత్తడం వెనుక ఎవరి అండదండలున్నాయో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. 2023లో తక్కువ ధరకే బంగారం పేరిట వెంకటనాయుడు రూ.40 లక్షలతో ఉడాయించాడని పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు చెబుతున్నారు. నరసరావుపేటలోని ఎఎస్ఐ పనితీరు, అతని అక్రమ సంపాదన, అతని కుమారుని వ్యవహార శైలిపై ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. గుంటూరు ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎస్.పి. కృష్ణారావు సోమవారం చిలకలూరిపేటలో ఈ ఘటన వివరాలపై అధికారులను ఆరా తీశారని తెలిసింది. ఆదివారం చిలకలూరిపేట గ్రామీణ పోలీసులు ఏఎస్ఐ కుమారుడిని నరసరావుపేట నుంచి తీసుకెళ్లి రహస్యంగా విచారిస్తున్నట్లు తెలిసింది. ఎఎస్ఐ, అతని కుమారుని సంపాదనపై ఎసిబి అధికారులు దృష్టి సారించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.



ఆకాశమే హద్దుగా ఎదగాలి

- స్వీయ అభివృద్ధి, వ్యక్తిత్వ నిర్మాణానికి యువజనోత్సవాలు దోహదం
- ప్రారంభోత్సవలో ఎఎన్‌యు ఇన్‌ఛార్జి వీసీగంగాధర్‌రావు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

విద్యార్థుల్లో నాయకత్వం, పరస్పర సహకారంతో పాటు స్వీయ అభివృద్ధి, వ్యక్తిత్వ నిర్మాణానికి, నైపుణ్యాలను వెలికి తీసేందుకు యువజన ఉత్సవాలు దోహదపడతాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధరరావు అన్నారు. వర్సిటీ అంతర్ కళాశాలల యువజనోత్సవాలను వర్సిటీ మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై నుండి వీసీ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు, సాంస్కృతిక అంశాలు అందరికీ జీవితంలో ఒకభాగం కావాలని, ఆకాశమే హద్దుగా ఎదగాలని ఆకాంక్షించారు. యువతలో జాతీయ సమైక్యత, మత సామరస్యం, సోదరభావం, ధైర్యం, సాహసం అనే భావనను ప్రచారం చేయడం యువజనోత్సవం లక్ష్యంగా ఉండాలన్నారు. విశిష్ట అతిథిగా ▶ 2లో



రూ.19 లక్షల ఎరువులు, బయో ఉత్పత్తులు సీజ్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



సత్తెనపల్లి పట్టణంలో ఎరువులు పురుగుమందుల దుకాణాలపై విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం తనిఖీలు చేపట్టారు. అచ్చంపేట రోడ్‌లోని నయనికరాజు ఎరువులు దుకాణంలో రికార్డులు సరిగా నిర్వహించడం లేదని రూ.9.47 లక్షల ఎరువులు, పురుగు మందుల నిల్వల విక్రయాలను సీజ్ చేశారు. శ్రీ వెంకటేశ్వర రైతుసేవా కేంద్రం దుకాణంలో అనధికారికంగా నిల్వ ఉంచిన రూ.10 లక్షల బయో ఉత్పత్తులను సీజ్ చేశారు. 6ఎ కేసు నమోదుకు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. తనిఖీల్లో విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ కె.చంద్రశేఖర్, సిహెచ్ ఆదినారాయణ, ఎడిఎ బి.రవిబాబు, ఏవో బి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



వేగంగా పేరేచర్ల-కొండమోడు రోడ్డు విస్తరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పేరేచర్ల-కొండమోడు రహదారి జాతీయ రహదారి విస్తరణ పనులువేగం పుంజుకున్నాయి. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ రహదారి పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. జాతీయ రహదారి అభివృద్ధి అథారిటీ అధికారులు ఈ రహదారి విస్తరణను చేపట్టారు. ఇది పూర్తయితే గుంటూరు నుంచి సత్తెనపల్లి, రాజుపాలెం, పిడుగురాళ్ల, గురజాల, మాచర్ల తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. సత్తెనపల్లి నుంచి అమరావతి, క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ, పెదకూరపాడు, నరసరావుపేట, నకరికల్లు తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయి. గత ప్రభుత్వ హయాంలోనే ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయుల కృషితో ఈ రహదారిని జాతీయ రహదారిగా మార్చారు.

గుంటూరు, పల్నాడు జిల్లాలకు కీలకమైన ఈ రహదారి విస్తరణ, నిర్మాణం కోసం రూ.881.61 కోట్లతో ▶ 2లో

అప్పటిదాకా ఆందోళనే..

సబ్సిడీలు విడుదల చేసే వరకూ విరమించబోమన్న ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలు - గేటువద్దే అడ్డుకున్న పోలీసులు - సొమ్మసిల్లిన మహిళ

ప్రజాశక్తి - మంగళగిరి

తమకు 2021 నుండి 2025 వరకు రావాల్సిన సబ్సిడీ బకాయిల కోసం స్థానిక ఎపిఐఐసి భవనం ఎదుట ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు చేపట్టిన ఆందోళన సోమవారం ఐదో రోజుకు చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా 200 మందికి పైగా ఆందోళనకు వచ్చారు. వీరిని ఎపిఐఐసి భవనం వద్దకు వెళ్లనివ్వకుండా గేటువద్దే పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే బైటాయించారు. సబ్సిడీలు ఇచ్చేవరకూ ఇక్కడే కూర్చుంటామని ఉద్ఘాటించారు. ఎంఎస్ఎంఇ ద్వారా లారీలు, ట్రాక్టర్లు, టిప్పర్లు తీసుకున్నామని, సబ్సిడీలు రాకపోవడంతో బ్యాంకులకు ఇఎంఐలు చెల్లించలేకపోయామని, ఇప్పుడు వాహనాలను సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు పుట్టక, తినడానికి తిండీలేక అల్లాడుతున్నామన్నారు. ఎంఎస్ఎంఇ ఓఎస్డీ వచ్చి చర్చించి కంపెనీలకు సబ్సిడీలేమీ ప్రకటించలేదంటూ ఆయన మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి చెబుతానన్న ఆయన ఇప్పటికీ ఏమీ చెప్పలేదన్నారు. ఇదిలా ఉండగా నాలుగు రోజులుగా ఆందోళనలో పాల్గొంటున్న నాగలక్ష్మి అనే మహిళ సొమ్మసిల్లి పడిపోవడంతో కొద్ది సేపు ఉద్రిక్తత తలెత్తింది. నిమ్మరసం, నీళ్లు ఇవ్వడంతో ఆమె కోలుకున్నారు. ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కె.జీవన్‌సాగర్, కె.రాధిక మద్దతుగా మాట్లాడారు.



అర్ధాకలితోనే రాష్ట్ర సచివాలయ కార్మికుల పని

కనీస వేతనం రూ.21 ఇవ్వాలని సిఆర్‌డిఎ కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు



పెరిగిన ధరలకు అనుగుణంగా తమ జీతాన్ని రూ.21 వేలకు పెంచాలని అసెంబ్లీ, సచివాలయంలో పని చేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులు కోరారు. ఈ మేరకు రాయపూడిలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో కమిషనర్ కన్నబాబుకు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వెలగపూడి సచివాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం దారుణంగా ఉందని, రాష్ట్ర మొత్తం పరిపాలన సాగించే సచివాలయంలో కార్మికులే అర్ధాకలితో పని చేయాల్సిన దుస్థితి నెలకొందని చెప్పారు. జీతాలను పెంచడంతోపాటు ప్రతినెలా 5వ తేదీలోపు జీతం పిఎఫ్, ఇఎస్ఐలు చెల్లించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు బుజ్జి, సుజాత, బి.ముత్యాలరావు ఉన్నారు.

ఏకోనంపేట భూ లావాదేవీలపై విచారణ చేయాలి

ప్రజాశక్తి - మాచర్ల : ప్రజావేదికల్లో భూ సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, భ్రష్టుపట్టిన సర్వే వ్యవస్తను ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని ఎకోనంపేటలో భారీగా జరుగుతున్న భూ లావాదేవులపై విచారణ చేయాలని, టైల్‌పాండు కోసం సేకరించిన భూమి ఎంత? మిగిలినదెంత? అని ప్రశ్నించారు. దొంగ సర్వే నంబర్‌తో భూకబ్జాదారులు చెలరేగుతున్నారని, దీనిపై ప్రత్యేకంగా విచారణ చేయించాలని కోరారు. మూడు నెలల్లో సమస్య పరిష్కారం కాకుంటే తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు టి.శ్రీనివాసరావు, వి.నాగరాజు, రమేష్, నాజర్‌వలి, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.



సౌత్‌జోన్ వాలిబాల్ పోటీలకు వర్సిటీ జట్టు సిద్ధం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఈ నెల 10 - 14 వరకు జె.ఎన్.టి.యు కాకినాడలో నిర్వహించే సౌత్ జోన్ పురుషులు వాలీబాల్ పోటీలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టు సిద్ధమైందని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. గతనెల 27న తమ కళాశాలలో జరిగిన పోటీల్లో జట్టును ఎంపిక చేశామని, వారికి డిసెంబర్ 2 - 8 వరకు ఇక్కడే ఈదర ఆదిబాబు శిక్షణిచ్చారని తెలిపారు. సౌత్‌జోన్ పోటీల్లో ఈ జట్టు విజయం సాధించాలని ఆకాంక్షించారు.



జాతీయస్థాయి పోటీల్లో ఎఎం.రెడ్డి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : గుంటూరు జిల్లా లోని నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి ఫార్మసీ కళాశాల క్రీడ పోటీలలో ఏఎం.రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని 28 జట్లు పోటీ పడగా తమ ఫార్మసీ కళాశాల జట్టు పురుషుల విభాగంలో ఖోఖో పోటీలలో మొదటి స్థానం, మహిళల రిలే పోటీలలో మొదటి స్థానం గెలుపొందారన్నారు. క్రీడా పోటీల ద్వారా విద్యార్థులలో పోటీ పెంపొందుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. భార్గవ్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లోను పోటీ పడాలని, ఓటమిని మరియు గెలుపును విద్యార్థులు సమానంగా భావించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు పిజికల్ డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

వేగంగా పేరేచర్ల-కొండమోడు రోడ్డు విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

పనులు చేపట్టారు. ప్రస్తుతం పేరేచర్ల-కొండమోడు రోడ్డు 7 నుంచి 10 మీటర్ల వెడల్పు మాత్రమే ఉంది. ఈ కారణంగా ఆ రోడ్డులో వాహనాల రద్దీ పెరిగి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అందుకే దీన్ని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. భూసేకరణ పూర్తి కావడంతో రైతులకు పరిహారాన్ని వారి బ్యాంక్ అకౌంట్‌లకు జమ చేశామని అధికార వర్గాలు తెలిపాయి. ఒక్కొక్క వైపు 8.75 మీటర్ల వెడల్పు, మధ్యలో డివైడర్ 1.5 మీటర్లు, రెండువైపులా మార్జిన్లు కలిపి మొత్తం 22.5 మీటర్ల వెడల్పుతో విస్తరిస్తున్నారు. భారీ యంత్రాలతో రోడ్డు కిరువైపులా గ్రావెల్ పరిచి చదును చేస్తున్నారు. రోడ్డు విస్తరణ ఎడ్జి వరకు కూడా ఈ పనులు పూర్తి చేశారు. మరోవైపు బైపాస్ పనులను కూడా కాంట్రాక్టర్లు ప్రారంభించారని తెలుస్తోంది. కొండమోడు, సత్తెనపల్లి వద్ద బైపాస్ నిర్మాణాలను హైవే కాంట్రాక్టర్లు శరవేగంగా నిర్వహిస్తున్నారు.

28న సత్తెనపల్లిలో బాలోత్సవాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

బాలల వికాసానికి దోహపడే బాలోత్సవాలను ఈనెల 28వ తేదీన సత్తెనపల్లిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పి.అంజిరెడ్డి తెలిపారు. స్థానిక పుతుంబాక భవన్లో ఐద్వా పట్టణ కార్యదర్శి జి.ఉమశ్రీ అధ్యక్షతన సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలోత్సవాలను సత్తెనపల్లిలో మొట్టమొదటగా నిర్వహింస్తున్నామని, ఆట, పాట, మాటలకు సంబంధించిన పోటీలు ఉంటాయని చెప్పారు. సత్తెనపల్లి పట్టణ, సత్తెనపల్లి రూరల్, ముప్పాళ్ల, రాజుపాలెం, బెల్లంకొండ, క్రోసూరు మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులందరూ పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య, అధ్యక్ష కార్యదర్శులుగా గుండ్లపల్లి కృష్ణ, పి.సత్యనారాయణ రాజు, కోశాధికారిగా పొట్టి సూర్యప్రకాశరావు, ఉపాధ్యక్షులుగా మాతంగి సాంబశివరావు, గుర్రం వెంకటేశ్వర్లు, బెల్లంకొండ రమేష్,



తోట శ్రీనివాసరావు, గద్దె ఉమశ్రీ, కార్యదర్శులుగా కె.శివలక్ష్మి, ఎం.రాంబాబు, జె.రత్నరాజు ఎన్నికయ్యారు. నిర్వహణపై పల్నాడు బాలోత్సవం నిర్వాహకులు కట్ట కోటేశ్వరరావు, ఎ.భాగ్యేశ్వరిదేవి, పల్నాడు జిల్లా జిసిడిఒ డి.రేవతి పలు సూచనలు చేశారు.

విర్చి సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మిర్చి సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టినట్టైయితే తెగుళ్ళు ను నివారించ వచ్చనీ సత్తెనపల్లి ఉద్యానవన అధికారి యన్.సురేష్ రైతులకు వివరించారు. ముప్పాళ్ల మండలం మాదలలో పొలాలను సోమవారం సందర్శించి సమగ్ర సస్యరక్షణ చర్యలుపై అవగాహన కల్పించారు. రసం పీల్చే పురుగులైన నల్ల తామర పురుగు, తెల్లదోమ, నల్లి, పేను బంక నివారణ చర్యలను వివరించారు. సాధారణ తామర పురుగుల యొక్క తల్లి, పిల్ల పురుగులు ఆకు అడుగు భాగాన గుంపులుగా చేరి రసం పీల్చి నష్టాన్ని కలుగజేస్తాయని, దీనివలన ఆకులపై బొబ్బలు ఏర్పడి ఆకుల అంచులు పైకి ముడుచుకు పోతాయని, ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లేత ఆకులు ఎదగక చిన్నవిగా అవటం మొక్కలు గిడస బారడము, పూత రాలుట, పూతలు పిందెలుగా మారకపోవడం, ఆకులు ఇటుక రంగులోకి మారతాయని చెప్పారు. భిన్నమైన తామర పురుగులు అయిన నల్ల తామర పురుగులు వలన పూతలో 15 నుండి 20 వరకు ఉండి పూతలోని పుప్పొడి మరి ఆకులలోని రసమును పీల్చి నష్టపరుస్తాయని, నివారణకు రైతులు సామూహికంగా నీలి, పసుపు రంగు అట్టలను పొలంలో ఎకరాకి 20 చొప్పున పెట్టాలన్నారు. అజాడిరక్టిన్ 10000 పిపిఎంను 2 మిల్లీలీటర్లు, 0.5 గ్రాముల సర్ఫ్ లేదా ట్రైటాన్ 100ను లీటర్ నేటికీ 2 మి.లీ.చొప్పున కలుపుకొని పిచికారి చేయాలన్నారు. జీవ శిలీంద్ర నాసికాలైన బవేరియా



బసియాన ఐదు గ్రాములు వెర్టిసిలియం లెకాని ఐదు గ్రాములు, పంచగవ్య 30 మిల్లీలీటర్ల ను లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. పురుగు ఉధృతి ఎక్కువైనప్పుడు రసం పీల్చే పురుగు మందులను మార్చిమార్చి వినియోగించాలన్నారు. పురుగుమందులైన పిప్రోనిల్ 80 డబ్ల్యూజిను 40 నుండి 50 గ్రాములు ఎకరాకు లేదా అసిటామప్రిడ్ 20 శాతంను 40 గ్రాముల నుండి 50 గ్రాములు ఎకరాకు లేదా సైంట్రానిలిప్రోల్ 240 మి.లీ. ఒక ఎకరాకు చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. ఎండు తెగులు సోకకుండా రీడోమిల్ గోల్డ్ అనే మందును లీటర్ నీటికి రెండు గ్రాములు చొప్పున కలుపుకొని మొదలు తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు. వేరు కుళ్ళు ఆశించకుండా ఒక లీటర్ నీటికి కాపర్ ఆక్సిక్లోరైడ్ తెగులు మందుని మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి మరియు ప్లాంటోమైసిన్ 50 గ్రాములు 200 లీటర్ల నీటికి చొప్పున కలుపుకొని మొదలు తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు.ఆకుమచ్చ తెలుగు ఆశించకుండా ప్రాపికోనజోల్ తెగులు మందును 1 మీ. లీ లీటర్ నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేయాలని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



ప్రజాశక్తి - వినుకొండ : విఠంరాజుపల్లి వద్ద గుంటూరు-కర్నూలు జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నరగయపాలెం గ్రామానికి చెందిన మాలపాటి చిన్న వెంకటరెడ్డి(45) దుర్మరణం చెందారు. వెంకటరెడ్డి ద్విచక్ర వాహనంపై వస్తుండగా శ్రీశైలం నుండి గుంటూరు వైపు వెళుతున్న కారు వెనుక వైపు నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వినుకొండ పోలీసులు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య మల్లేశ్వరి, ఒక కుమార్తె ఉన్నారు.

అంతరజిల్లా దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : అంతర్‌జిల్లా దొంగల ముఠా ను అరెస్ట్ చేసినట్లు మంగళగిరి పోలీసు స్టేషన్ సర్కిల్ ఆఫీస్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. నిందితుల వద్ద నుంచి 19 గ్రాముల బంగారం, 740 గ్రాముల వెండిను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చోరీ ఆభరణాలను కొనుగోలు చేసిన, తాకట్టు పెట్టుకున్వఆరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెపా్రు. ఈ ముఠాపై మంగళగిరి రూరల్, డీకే దినెశీ, దువ్వాడ, గాజువాక, అనకాపల్లి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లు చెప్పారు. నిందితుల్లో తోట శివకుమార్, షేక్ ఇంతియాజ్, తోట వరలక్ష్మి ఉన్నారు. వీరు విశాఖపటశీం, కడప జిల్లాకు చెందినవారని చెప్పారు.






ఆకాశమే హద్దుగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

హాజరైన ప్రముఖ మిమిక్రీ కళాకారుడు కాసుల కృష్ణంరాజు మాట్లాడుతూ నేటి యువతకు స్ఫూర్తి ప్రదాతగా స్వామి వివేకానంద నిలుస్తారని అన్నారు. ఈరోజు మనది కాకపోతే, రేపు మనది అవుతుందని స్వామి వివేకానంద చెప్పిన సూక్తులను గుర్తు చేశారు. అనంతరం పలు సినీనటుల డైలాగులను మిమిగ్రీ చేశారు. అనంతరం రెక్టార్ శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ జి.సింహాచలం, పాలకమండలి సభ్యులు కె.సుమంత్ కుమార్ మాట్లాడారు. మూడ్రోజులపాటు జరిగే ఉత్సవాల్లో మ్యూజిక్, డాన్స్, లిటరరీ ఈవెంట్స్, థియేటర్, ఫైన్ ఆర్ట్స్ వంటి అంశాల్లో పోటీలుంటాయని, 22 కళాశాలల నుండి 400 మంది విద్యార్థులు హాజరయ్యారని యువజన ఉత్సవాల కో-ఆర్డినేటర్ ఎస్.మురళీమోహన్ వివరించారు. వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఎం.సురేష్ కుమార్, కె.వీరయ్య, పిపిఎస్ పాల్‌కుమార్, తేజోమూర్తి పాల్గొన్నారు.

















IN THE COURT OF THE II nd ADDL. JUNIOR CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI.

I.A. No.300/2025 in O.S. No. 253/2024

Between :
State Bank of India, Amurthaluru Branch ... Plaintiff
AND
Bitra Vijaya Kumar ... Defendant

To : Bitra Vijaya Kumar S/o Naga Raju, Door No. 18-18-6, Islam pet, tenali, Guntur Dist - 522 201.

పై నెంబరు దావాలోని I.A. No.300/2025 పిటీషనులో ప్రతివాది అయిన పై కోర్టువారి నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ నోటీసు తీసుకోనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టువారు ది. 23-12-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

చింతలపాటి రామకృష్ణ,
పిటీషనరు / వాది తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 94405 78076

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన గుంటూరు సిటీ కాపురస్తులు **ఈదర ప్రియాంక,** భర్త: అశోక్ కుమార్ సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా నా క్లయింట్ గుంటూరు సిటీ కొరిటెపాడు రిజిస్ట్రార్ ఆఫీసులో 1వ పుస్తకం **దస్తావేజు నెం.1095/2010రు** గా రిజిస్టర్ కాబడిన గోరంట్ల గ్రామ పంచాయితీ లోని డోర్ నెం.11-824/2 **ఇనగంటి శేషుకుమార్,** తండ్రి: సుబ్బారావు గారి పైన రిజిస్టర్ కాబడిన 116.5 చ॥గ॥ల స్థలం అందులోని రేకుల ఇల్లు నా క్లయింట్ అయిన **ఈదర ప్రియాంక** కొనుగోలు చేయుటకు సిద్ధపడి విక్రయ బయాన అగ్రిమెంట్ చేసుకొని స్వాధీన అగ్రిమెంటు వ్రాయించుటకు లేదా రిజిస్టర్ చేసుకొనుటకు సిద్ధపడియున్నారు. సదరు ఆస్తి హక్కుదారుడు నిశ్శేషిత ఆస్తిగా తెలుపుతూ సదరు డాక్యుమెంట్స్ చూపించినారు. కావున ఈ ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల 3 రోజులలోపు తెలియజేయగలరు. లేని యెడల ఈ ఆస్తిపై ఎటువంటి తగాదాలు లేవని భావించి నా క్లయింట్ తన పేరిట రిజిస్టర్ చేసుకొనగలరు. ఆ తరువాత వచ్చే క్లయిమ్‌లు చెల్లవు. నా క్లయింట్‌ని బైండ్ చేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు డి.కొరిటెపాడు సబ్.డి. లోగడ గోరంట్ల గ్రామ పంచాయితీ, ప్రస్తుతం గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన కొరిటెపాడు గ్రామ డి.నెం.135రు. య.23.84 సెంట్లు మింజుమలె య.2.10 సెంట్లునూ, డి.నెం.151రు, య.19.87 సెంట్లు మింజుమలె య.2.40 సెంట్లునూ, వెరశి పై తెలిపిన రెండు నెంబర్లు ఏకఖండముగా వున్నటువంటి య.4.50 సెంట్లు మింజుమలె నాకు హక్కు కలిగి మీకు నేను యీ రోజున విక్రయ ఖరారు పడిన చ॥గ॥116.5లు స్థలము, యిందులోని అసెస్మెంట్ నెం.3520 రు, డోర్ నెం.11-824/2రు గా గల రేకుల యిల్లు స్థలమునకు **హద్దులు: తూర్పు:** అ.30లు వెడల్పు గల రోడ్డు హద్దు-అ.25లు, **దక్షిణం:** బొల్లవరపు వెంకట రామకోటేశ్వరరావు గారి స్థలము హద్దు-అ.41లు, **పడమర:** చంద్రశేఖర్ గారి స్థలము హద్దు-అ.25లు, **ఉత్తరం:** అ.30లు వెడల్పు గల రోడ్డు హద్దు-అ.43లు

యీ హద్దుల మధ్య చ॥గ॥116-5లు లేక చ॥మీ॥97.40 స్థలం యిందులోని రేకుల యిల్లు సదరు యింటికి సంబంధించిన కప్పు, కలప, ద్వారబంధములు, కరెంటు యస్.సి.నెం.143862రుగా గల కన్స్యూమర్ కనెక్షన్, హక్కు డిపాజిట్, లెట్రిన్ బాత్‌రూమ్, బోరు మోటారు వగైరా మొదలగు యావద్విశిష్టములతో సహా విక్రయఖరారుపడుటైనది.

ఇట్లు,
యడ్లపల్లి ప్రసాద్, అడ్వకేట్, కొరిటెపాడు, గుంటూరు.

IN THE COURT OF THE HON□BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, TENALI.

DEBETOR I P NO.68/2025

Between
Movva Srinivas, S/o. late Koteswara Rao, Door No. 18-19-7, Near Gangapathi Residency, Balajiraopet, Tenali, Guntur District. ... Petitioner
And

1. Bogi Venkaiah S/o Subbarao D.NO: 3-54 R/o. Reddypalem, Guntur Rural Mandal, Guntur District, Cell No. 9502959090.
2. Raghavarapu Chaitanya, S/o. Krishna Prasad, Chennu vari Street D. No: 1-29-28, Nazarpet, Tenali Town & Mandal, Guntur District. Cell No. 9553168782.
3. Devireddy Srinivas, S/o. Ankineedu, Door No. 1-38-30/103, Kolluru vari Veedhi, Nazarpet, Tenali Town & Mandal, Guntur District. Cell No. 9912639927.
4. Shaik Basha, S/o. Haneef, D.No: 2-13-1, Near Paladri Kaluva, Nandulapet, Tenali Town & Mandal, Guntur District. Cell No. 9959595936.
5. Shaik Khadir Ahmad, S/o. Nazeer Ahmad, Door No. 2-48-52, Nandulapet, Tenali Town & Mandal, Guntur District. Cell No. 9652286852.
6. Official Receiver, Guntur District Court complex, Guntur District. ...Respondents

పై నెంబరు ఐ.పి లోని పిటిషనర్ డెబిటర్ ఇన్సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు ఉంటే తెలుపు కొనవలసినదిగా శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు ఆర్డరు చేసివున్నారు. ది.11-12-2025 తేదీకి వాయిదా వేసి వున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥ లకు మీరు స్వయంగా గానీ, మీ తరుపున అడ్వకేట్ గారి ద్వారా గానీ శ్రీకోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 11-12-2025.

తిన్నలూరి కొండయ్య,
పిటీషనరు తరపు అడ్వకేటు తెనాలి.
సెల్ నెం. 8688416114

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

సత్తెనపల్లి పట్టణం వడ్డవల్లి చెంచు కాలనీ కాపురస్తులు నల్లబోతుల శ్రీనివాసరావు తండ్రి నల్లబోతుల చిన్న వెంకటేశ్వర్లు కు చెందిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. సత్తెనపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలోరిజిస్టర్ కాబడిన ఇంటికి సంబంధించిన 4556/ 2006 నెంబర్ గల ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ఒరిజినల్ దస్తావేజులు తీసుకుని సత్తెనపల్లి పట్టణంలోని చెంచు కాలనీ నుండి ద్విచక్ర వాహనం పై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ వద్దకు వస్తుండగా మార్గమధ్యంలో పోయినవి. దొరికిన వారు ఈక్రింది చిరునామాకు తెలియపరచగలరు. స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
నల్లబోతుల శ్రీనివాసరావు
తండ్రి చిన్న వెంకటేశ్వర్లు
చెంచు కాలనీ వడ్డవల్లి సత్తెనపల్లి పట్టణం
పల్నాడు జిల్లా
సెల్ నెం:9989147898

నోటీసు

మహారాజశ్రీ తెనాలి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం. 37/2025

బిట్వీన్ :
State Bank of India ADB Branch, Rep by its Manager, Morrispet, Tenali ..... వాది
ఎదిరి
Junju Nagendra Babu .... ప్రతివాది

To,
Junju Nagendra Babu, S/o J.Sreenu, age 31 years, D.No. 13-54/1, Pattabhi ramulu Colony, Mahanadu, Behind Hodassa Church, Guntur

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 17-12-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 17-12-2025

శ్రీ మాదినేని హరిబాబు,
వాది తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 98483 63568

PUBLIC NOTICE

Notice is hereby given to the public in connection to the Residential Land Property extent 1.27 Ac situated in Survey Number 397/B of Mangala Nagar (Mangaldas nagar) Guntur Urban Owned by Chavali Family.

The said land was originally purchased by Late Smt. Chavali Savitramma W/o. Purnaiah through a Registered Sale Deed no. 2482/1963. After the demise of Smt. Savitramma, it is known that through her executed Registered Will no. 32/1970, the said property was inherited to her three sons. In that piece of land Late Sri. Chavali Venkata Subrahmanya Sastry received 4536 Square Yards and as known to all, in the early years of 1990s at 70+ years of age he died leaving all the Chavali extended family members (nearly 25 people) settled across the world as the Rightful Holders for his part of Land. Knowing the above, some illegal people by fraudulent means had created a duplicate Chavali Venkata Subrahmanya Sastry and by misleading the Government of Andhra Pradesh Revenue Department had even executed an AGPA Deed vide no. 4653/2008 at the R.O Guntur. Also, the members of the families came to know that in the recent years few people are claiming they are part of Chavali Family and they have an Unregistered Will written by the Landlord confirming exclusive heirship to them. This is furthermore disputed subject and had to be settled between all the Members of the Family. Kindly beware, anyone falsely claiming the Total Owner ship of the Property and anyone willing to Purchase / Takeover it from the Unlawful / Unauthorized people are hereby being warned as the legal heirs are on their liberty to jointly or individually proceed legally in both criminal and civil ways on the subject. Any person/persons having any kind of more information in this subject whatsoever nature is/are hereby welcome to make the same known in writing by email or whatsapp to my client Sri. Mpk Bharadwaj S/o. Late Smt. Chavali (Manda) Parvathi Devi, Resident of The United Arab Emirates.

Email: mpk.bharadwaj@gmail.com
Whatsapp: +971555007785

MYKA ANJUSHA NAIDU MBA, LLB
C-1, Sri Ganesh Nilayam, Venkat nagar Kakinada-003, A.P, cell: 9676816033
A. ANIL KUMAR, B.Com., LL.B, ADVOCATE, NARASARAOPET
Cell: 8919280192

అబాకస్‌లో జైన్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ డైరెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

విశ్వం ఎడ్యుటెక్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన జోనల్‌స్థాయి అబాకస్ పోటీల్లో సంగడ గుంటలోని జైన్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎండి.మున్ను తెలిపారు. సోమవారం పాఠశాలలో ఆయా విద్యార్థులను అభినందిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ మున్ను మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వందలాది మంది పాల్గొన్న ఈ పోటీల్లో తమ పాఠశాల రెండో తరగతి విద్యార్థి రీషన్ స్టార్ జూనియర్స్ విభాగంలో రెండవ బహుమతి, ఐదో తరగతి విద్యార్థిని జి.శ్రావ్య సీనియర్ లెవెల్ విభాగంలో మొదటి బహుమతి సాధించారని తెలిపారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయటానికి తమ పాఠశాల ప్రత్యేకంగా కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.కనకదుర్గ, ఉపాధ్యా యులు, సుప్రియ, రిహానా, గాయత్రి పాల్గొన్నారు.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ తెనాలి 11వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

జి.డబ్ల్యు.ఓ.పి. నెం. 1524/2025

బిట్వీన్:
1. మాజేటి నాగలక్ష్మి
2. మాజేటి రామ కోటేశ్వరరావు .....పిటీషనర్స్

ఎదిరి

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
రి.బె మేనేజర్ నందులపేట, తెనాలి .....రెస్పాండెంట్

పై నెంబరు పిటీషన్ లో 1వ పిటీషనరుకు భర్త మరియు 2వ పిటీషనర్ కుమారుడైన మాజేటి లక్ష్మి శ్రీనివాసరావు గారు ది. 13-10-2023న మరణించి నారు. 1వ పిటీషనరు తేజేష్, కార్తీకేయ అను ఇద్దరు మైనర్ కుమారులు వున్నారు. 1వ పిటీషనరుకు 2వ పిటీషనర్ మామగారై వున్నారు. 2వ పిటీషనర్ వృద్ధాప్య కారణంగా ఎటువంటి ఆదాయము లేక కుమారుడు చనిపోయిన తరువాత వారికి చెందిన పిటీషన్ షెడ్యూలు ఆస్థిని బ్యాంక్ వారికి తనఖా పెట్టి యున్నారు మరియు తెలిసిన వారి వద్ద చే బదులు తీసుకున్నాడు. పిటీషనర్లకు 1వ పిటీషనర్ కుమారులను చదివించు టకు & వారి మంచి చెడ్డలు చూచుకొనుటకు బ్యాంక్ వారి లోను తీర్చు నిమిత్తం, చే బదులు చెల్లించుటకు పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్థి రిజిష్టరు సేల్ డీడ్ నెం.1253/2018, ది. 18-4-2018, సబ్ రిజిస్ట్రారు, తెనాలిలో రిజిష్టరు కాబడిన స్థలమును అమ్ముటకు శ్రీ కోర్టు వారి పర్మిషన్ కొరకు సదరు పిటీషన్ దాఖలు చేయగా ది.23-12-2025న తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు సదరు పిటీషన్‌పై ఎవ్వరికైనా ఆక్షేపణలు వున్న యెడల మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరె మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీవరోక్షమున విచారించి తీర్మానించ బడునని యావన్మందికి తెలియజేయడమైనది.

వాయిదా తేది. 23-12-2025

మద్ది మల్లికార్జునరావు,
పిటీషనర్ తరపు న్యాయవాది, తెనాలి,
సెల్ నెం. 9849409141

నోటీసు

UNDER ORDER 21 RULE 22 OF C.P.C.

కనిగిరి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No: 08/2024
O.S.No: 155/2012

దావులురి సతీష్
Rep. By his G.P.A.Holder
దావులురి మాధవి దేవి ... వాది/DHR

V/s

దేవరపు మోహన్ రావు @ రాం మోహన్‌రావు ...ప్రతివాది/JDR

To,
దేవరపు మోహన్‌రావు @ రాం మోహన్‌రావు
S/o లేట్ కొండయ్య, హిందూ, వయస్సు
45 సం.లు, వ్యాపారం వలన జీవనం
నివాసం: C/o మిలిటరీ నాగేశ్వర రావు,
డోర్ నెం :7-17-160, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ఎదుట,ఓంకార్ గుడి సెంటర్-3వ లైన్,
వసంతరాయపురం, గుంటూర్ సిటి,
మరియు జిల్లా .... గారికి

పై నంబరు డిక్రీని అమలు పరచుకొనుటలో రెండు సం.లు దాటినందున హేతునోటీసు పంపగోరి డిక్రీహోల్డర్ పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. గనుక నీకు ఆక్షేపణలు ఉన్నచో తే.02-02-2026 పగలు 10:30 గంటలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడర్ ద్వారా గాని హాజరై తెలుపుకొనగలరు. లేనిచో మీపరోక్షమందు వ్యాజ్యము ను విమర్శచేసి తీర్మానం చేయబడునని తెలియ జేయడమైనది

// బై ఆర్డర్ ఆఫ్ కోర్టు //

కనిగిరి,
08-12-2025
వాయిదా తేదీ:02-02-2026 ఇట్లు

రామన తిరుపతిరెడ్డి
వాది తరపు అడ్వకేట్
కనిగిరి- ప్రకాశం జిల్లా
Cell No: 8309496700

IN THE COURT OF THE HON□BLE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TENALI

I.A. No. 653/2022, I.A. No. 654/2022, I.A. No. 655/2022 in O.S. No. 292/2019

Vinnakota Venkateswara Rao .... Petitioner / Plaintiff
Vs
Vinnakota Rama Mohana Rao and 20 others ... Respondents

To,
R18 : Vinnakota Bhanu, D/o Late Madhusudhana Rao, W/o Late Seshagiri, aged 44 years, Hindu, House Wife, R/o Ponnuru.

పై నెంబరు దావాలోని I.A. No. 653/2022, I.A. No. 654/2022, I.A. No. 655/2022 లోని రెస్పాండెంటు 18 అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టుద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు ఈ పేపరు పబ్లికేషను ద్వారా నోటీసులు జారీ చేయమని ఆర్డరు వేస్తూ ది. 23-12-2025కి వాయిదా వేసి వున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం. లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల పై నెంబరు దావాలోని I.A. No. 653/2022, I.A. No. 654/2022, I.A. No. 655/2022 లను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 23-12-2025

తాడిబోయిన శ్రీనివాసరావు,
పిటీషనరు - వాది తరపు అడ్వకేటు,
తెనాలి. సెల్ : 9848363744.

మహారాజశ్రీ గౌరవనీయులైన అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.A.No.54/2024 in E.P.No. /2025 in O.S. No.216/2015

Between :
1) వంగా గోపాలరెడ్డి (DHR, Died)
2) వంగా కోటిరెడ్డి (Legal Representative) .... పిటీషనర్

వర్సెస్

1) వంగా కబ్బిరెడ్డి
2) బద్దిగం రాజమ్మ అలియాస్ రాజ్యలక్ష్మి
3) వంగా మాధవరెడ్డి S/o కబ్బిరెడ్డి, వయస్సు 40సం॥లు, హిందూ, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి, ప్లాట్ నెం. 303, థర్డ్ ఫ్లోర్, సుష్మా ఎన్‌క్లేవ్, ప్రకాషనగర్, నరసరావుపేట.
4) వంగా శ్రీనివాసరెడ్డి S/o కబ్బిరెడ్డి, వయస్సు 38 సం॥లు, హిందూ, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి, ప్లాట్ నెం. 303, థర్డర్, సుష్మా ఎన్ క్లేవ్, ప్రకాషనగర్, నరసరావుపేట.
5) అరిటేపల్లి విజయలక్ష్మి W/O సుధాకరరెడ్డి, వయస్సు 36 సం౹౹లు, హిందూ, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి, ప్లాట్ నెం. 303, థర్డ్ ఫ్లోర్, సుష్మా ఎన్ క్లేవ్, ప్రకాషనగర్, నరసరావుపేట (JDRs) ....రెస్పాండెంట్లు

పత్రికా ముఖంగా సమన్లు

యిందలి పిటీషనరు మరణించిన డిక్రీ హోల్డరు అయిన వంగా గోపాలరెడ్డి స్థానే తనను లీగల్ రిప్రజంటేటివ్ గా చేర్చి, డిక్రి అమలు చేసికొనుటకు ఉత్తర్వులు ఇవ్వవలసినదిగా శ్రీ కోర్టు వారిని కోరుచూ పై నెంబరున పిటీషన్ దాఖలు చేయగా, 3,4,5 రెస్పాండెంట్లయిన మీకు అనేక పర్యాయములు సమన్లు జారీ చేయించిననూ, మీరు పైన తెల్పిన చిరుమానాలో ఉండికూడా సమన్లు తీసికోకుండా కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు యిందలి పిటీషనరు అభ్యర్థన మేరకు ఈ పత్రికా ముఖంగా రెస్పాండెంట్లు 3,4,5 అయిన మీకు సమన్లు జారీ చేసియున్నారు. కనుక మీరు ది. 23-12-2025న ఉదయం గం॥ 10-30ని॥లకు పైన తెల్పిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని తెలియ పర్చుకోవలసినది. లేని యెడల మీ పరోక్షంలో విచారించి యిందలి పిటీషనరు కోరిన పరిహారం యివ్వబడునని ఈ పత్రికా ముఖంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది. 23-12-2025

సాంబశివరావు కొండా, M.A., LLM
కె.ఆనందకుమార్, B.Com., LL.B.
యం.సుబ్బారావు, B.A. LL.B.
నరసరావుపేట **న్యాయవాదులు**
తేది. 4-12-2025

డాక్యుమెంట్స్ పోయినవి

నా పేరు బలినేని నాగ మల్లేశ్వరి, భర్త : బలినేని వెంకటేశ్వరరావు, డోర్ నెం. 4-1101, మసీదు దగ్గర, చినపలకలూరు, పేరేచర్ల, గుంటూరుజిల్లా. నా యొక్క డాక్యుమెంట్లు పోయినవి. ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రారులో నమోదు అయిన డాక్యుమెంట్ నెం.683/2000 తీసుకొని, నేను నరసరావుపేట నుంచి పేరేచర్ల వెళ్ళే క్రమంలో సాతులూరు బస్ దిగి అక్కడ టిఫిన్ చేసినాను. మేము ఇంటికి వెళ్ళిన తర్వాత చూసుకుంటే దస్తావేజులు కనిపించలేదు. పోయినవి అని గ్రహించినాము. టిఫిన్ చేసిన హోటల్ వద్దకు వెళ్ళి చూడగా అక్కడ కనిపించలేదు. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు
బి.నాగమల్లేశ్వరి.

ప్రిన్సిపల్ సివిల్ 2వ (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో

ఇ.పి నెం.140/2025 ఇన్
ఓ.యస్.నెం. 215/2022

బిట్వీన్:
బొద్దుటూరి సుబ్బారావు ... డి.హెచ్.ఆర్.
వర్సెస్
కొడాలి సురేష్ బాబు ... జె.డి.ఆర్.

టు :
కొడాలి సురేష్ బాబు, తండ్రి సాంబశివరావు, వయసు 40 సం॥ లు హిందు, వ్యాపారం, నివాసం డోర్ నెం. 2-20, గుడివాడ గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా.

పైన పేర్కొన్న ఇ.పి.లో మీకు గౌ. కోర్టువారు ఎన్నిసార్లు నోటిసు పంపిననూ మీరు కావాలని కాలయాపన చేయచున్నారు. గౌ. కోర్టువారు ది.03-12-2025న ఈ దినపత్రిక ద్వారా మీకు నోటీసులు జారీ చేయవలసినదిగా ఆదేశించి యున్నారు. కావున మీరు ది.26-12-2025న పైన ఉన్న న్యాయస్థానము నందు వ్యక్తిగతంగా గాని, లాయరు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(గౌ.శ్రీ కోర్టువారి ఆదేశానుసారం)

నన్నపనేని మాధవరావు
మరియు సహచరులు
డి.హెచ్.ఆర్ న్యాయవాదులు
సెల్ నెం.9493244833.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.P. No.:15/2025

Between:
తిరుమలశెట్టి సాంబయ్య ... పిటీషనర్ / వాది
ఎదిరి
యడ్ల సుభద్ర మరియు 9 మంది .... రెస్పాండెంటులు/ప్రతివాదులు

1. మల్లినేని ప్రసాద్, తండ్రి పేరయ్య, ...ఆర్ 5
2. పొలిమేరు వెంకటరామిరెడ్డి, తండ్రి, ...ఆర్ 9
3. కిలారు సాంబయ్య, తండ్రి కుశలయ్య, ...ఆర్ 10

నెం. 1,3రుల నివాసము నివాసము కొత్త సోలస గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.
నెం. 2రులు నివాసము గనికపాడు గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీలో నెం.5 వారు మల్లినేని ప్రసాదు, నెం. 9 వారు పొలిమేరు వెంకట రామిరెడ్డి, మరియు నెం. 10 వారు కిలారు సాంబయ్య ల పై కోర్టు నుండి అనేక మార్లు నోటీసులు పంపిననూ మీరు ముట్టక/ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసుల నిమిత్తం శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది.16-12-2025 ఉదయం 10:30 గ॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, మీ తరపు లాయరు గారి ద్వారా గానీ హాజరై పై దావాలో మీ యొక్క వాదనలు, ఆక్షేపణలను తెలుపుకో గలరు. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ చేయటమైనది.


వాయిదా ది. 16-12-2025

ఇట్లు
దాసరి చిట్టిబాబు,
వాది తరపున న్యాయవాది.
చిలకలూరిపేట.



అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయని ఏపి అంగన్వాడీ వర్కర్స్ - హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.మల్లేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలని, కనీస వేతనం పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిడిపిఒ ఎన్. కాంతకుమారికి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, అంగన్వాడీలకూ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, 5జి ఫోన్లు ఇవ్వాలని కోరారు. గత సమ్మెకాలపు ఒప్పందాలను అమలు చేయాలన్నారు. నియామకాలు, ప్రమోషన్ల విషయంలో రాజకీయ జోక్యం లేకుండా అధికారులే పారదర్శకంగా నిర్వహించాలని, ముఖ యాప్ రద్దు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. లబ్ధిదారులకు అందజేసే ఆయిల్, కందిపప్పు పెంచాలని, ఉచితంగా గ్యాస్ ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.నిర్మల, సాయికుమారి పాల్గొన్నారు.



వికలాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

ప్రజాశక్తి - వెల్దుర్తి : వికలాంగులు ఎందులోనూ తక్కువ కాదని, ఆత్మస్థైర్యంతో ముందుకెళ్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఎంఇఒ ఎమ్‌డిడి ఖాసీం అన్నారు. శిరిగిరిపాడు ఎంపిపి పాఠశాలలో వికాలాంగుల దినోత్సవానికి ముఖ్య అతిథిగా శనివారం హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ఏర్పాటైన భవిత కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అరుణ, భూలక్ష్మి, డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

మెడికల్ షాపుల నుండి మాజీ ఎమ్మెల్యే వసూళ్లు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి జీవితమంతా అవినీతిమయమని, కరోనా సమయంలో రెమెడిసీవర్ ఇంజక్షన్లను అక్రమంగా అమ్మి రూ.60 కోట్లు సంపాదించారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆరోపించారు. నరసరావుపేటలోని టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జనరిక్ మెడికల్ షాపుల నుంచి డబ్బులు వసూలు, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పేషెంట్లను తన సొంత హాస్పిటల్‌కు తరలించడం ద్వారా శ్రీనివాసరెడ్డి రూ.కోట్లు సంపాదించారని విమర్శించారు. ఇటీవల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరిగిన సర్జికల్ బ్లేడు ఘటన నేపథ్యంలో డాక్టర్‌పైనా సాటి డాక్టర్ అయిన శ్రీనివాసరెడ్డి ఆరోపణలు సరికాదన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తామన్నారు. శ్రీనివాసరెడ్డిలా తాను మానసిక వికలాంగుడిని కాదని వ్యాఖ్యానించారు. టిడిపి నాయకులు గూడూరు శేఖర్, రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్, స్కానింగ్ సెంటర్స్ ద్వారా నెలకు రూ.7 లక్షలు, కరోనా సమయంలో బ్లీచింగ్ పౌడర్ బిల్లులతో రూ.30 లక్షలు శ్రీనివాసరెడ్డి తీసుకున్నారని, ప్రభుత్వ హాస్పిటల్ పరికరాలను సొంత హాస్పిటల్‌కు తరలించారని ఆరోపించారు. సమయం వచ్చినప్పుడు మరిన్ని వివరాలు బయటపెడతామన్నారు.

సిసిఐ కేంద్రాల్లో వసూళ్ల దందా

- ఒక్క క్వింటాళ్‌కూ దక్కని మద్దతు ధర
- కొనుగోలులో అలసత్వం
- సదుపాయాలూ శూన్యం
- రైతుసంఘం ఎదుట రైతుల ఆవేదన



రైతులతో మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు



పంటను తెచ్చి అమ్మడం కోసం నిరీక్షిస్తున్న రైతులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద గేట్ పాస్ పేరుతో రైతుల వద్ద క్వింటాళ్‌కు రూ.20 చొప్పున వసూలు చేస్తున్నారని, లోడింగ్, అన్‌లోడింగ్ సందర్భంలోనూ ఇష్టారాజ్యాంగా డబ్బులు పిండుకుంటున్నారని రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు అన్నారు. స్థానిక కేంద్రాన్ని సోమవారం పరిశీలించిన ఆయన రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పంట అమ్మకం కోసం రవాణా ఖర్చులు భరించి తాను ఉదయం వచ్చానని, సాయంత్రం ఐదు గంటలైనా కొనలేదని, ఇదే రోజు దిగుబతి చేసుకోకుంటే స్లాట్ బుకింగ్ రద్దవుతుందని సోలస గ్రామానికి చెందిన రైతు ఎం.వెంకటేశ్, కె.వీరాంజనేయులు వాపోయారు. అనంతరం గోపాలరావు విలేకర్లతో మాట్లాడుతూ బయ్యర్లు ఏ సమయంలో వస్తారో ఎన్ని క్వింటాళ్లు కొంటారో, ఎంత ధర ఇస్తారో రైతులకు తెలియక గందరగోళపడుతున్నారని, నిబంధనల బోర్డులూ ఎక్కడా లేవని అన్నారు. తాగునీరు, కూర్చునే సదుపాయాలూ రైతులకు కల్పించలేదని విమర్శించారు. సిసి కెమెరాలు లేకపోవడంతో ఇష్టారీతిని కేంద్రం నిర్వహణ ఉందన్నారు. 10 రోజులుగా ఒక్క క్వింటాళ్‌నూ మద్దతు ధర రూ.8110కు కొనలేదని, 20 శాతం వరకు తేమను అనుమతించాలనే నిబంధన అమలు కావడం లేదని చెప్పారు. దీనిపై యార్డు కార్యదర్శి, సూపర్వైజర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. యార్డు కార్యదర్శి రాయుడుతో మాట్లాడగా రైతులు తెచ్చిన పత్తిని త్వరగా అన్‌లోడ్ చేసుకుంటామని, తేమ శాతం ప్రకారం ధరలు ఇస్తామని, రైతులకు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

పలుచోట్ల కోలాహలంగా క్రీడా పోటీలు



ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రం రెంటచింతలలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల మైదానంలో విజ్ఞాన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో సోమవారం బాల మహోత్సవాన్ని ప్రారంభించారు. పల్నాడు జోన్-1 క్రింద గురజాల, మాచర్ల నియోజకవర్గ స్థాయిలో అండర్-14, 17 బాల బాలికలకు మొదటి రోజు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, 100, 800 మీటర్ల పరుగు పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంఇఒ-2 శివ నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. పోటీల ఉద్దేశాన్ని విజ్ఞాన్ ప్రొఫెసర్, బాల మహోత్సవం కన్వీనర్ డాక్టర్ ఎం.రమేష్ నాయుడు వివరించారు. అన్ని మండలాల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు సుమారు 1500 మంది తొలిరోజు పోటీల్లో పాల్గొన్నారు. సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం దుర్గాప్రసాద్, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ సింహాద్రి మోహన్, ఫాతిమా స్కూల్ డైరెక్టర్ వై.ఫాతిమామరెడ్డి, టిఎన్‌యుఎస్ రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్ ఎం.రాంబాబు, విజ్ఞాన్ యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ సురేష్, యోగా కోచ్ రాఘవేంద్ర, పీడీఉ మోహన్‌కృష్ణ, రవి, సురేష్, బాల మహోత్సవ మేనేజర్లు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమగ్ర శిక్ష వికలాంగుల విద్యార్థులకు నరసరావుపేట మండలం శంకర భారతిపురం జెడ్‌పి పాఠశాలలో జిల్లాస్థాయి పారా ఒలింపిక్స్ క్రీడలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డిఇఒ ఎల్.చంద్రకళ ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 300 మంది వికలాంగ విద్యార్థులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిత సెంటర్ల ద్వారా వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. డిఇఒ మాట్లాడుతూ జిల్లాలో 6 వేల మంది వికలాంగ విద్యార్థులు ఉన్నారని, వీరికోసం 28 మండలాల్లో భవిత సెంటర్లు పని చేస్తున్నాయని చెప్పారు. జిల్లాలో పారా ఒలింపిక్స్ క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామని, పోటీల నిర్వహణకు ఎస్ఎస్ఎన్ కళాశాల ప్రాంగణాన్ని ఇస్తామని టిడిపి నాయకులు, ఎస్ఎస్ఎన్ కళాశాల కమిటీ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్ హామీ ఇచ్చారు.


నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.



సమస్యలపై పిఎసిఎస్ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - పెదకూరపాడు, వినుకొండ

జీవో 36 అమలు, చట్టం ప్రకారం కనీస వేతనం, గ్రాడ్యుటీ అమలు, ఇతర సమస్యలపై పిఎసిఎస్ ఉద్యోగులు పెదకూరపాడు, వినుకొండలోని జిడిసిసిబి బ్రాంచీల ఎదుట జెఎసి ఆధ్వర్యంలో సోమవారం ధర్నాలు చేపట్టారు. మధ్యంతర భృతి చెల్లించాలని, రూ.20 లక్షల ఆరోగ్య బీమా చేయించాలని, రిటైర్‌మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని కోరారు. 2019 తరువాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. పెదకూరపాడులో ధర్నాలో ఫణిదం, గుడిపూడి, పరస-తాళ్లూరు, వరగాని సొసైటీల సిఇఒలు శ్రీనివాసరావు, షేక్ జాన్‌సైదా, శివకుమారి, అర్చన, వినుకొండ ధర్నాలో కారుమంచి సీఈవో, ప్రాథమిక సంఘాల ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వై వి నారాయణ, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పోకా కోటేశ్వరరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు జాలాది నాగ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.



రైతు వ్యతిరేక జీవో ప్రతుల దహనం



ప్రజాశక్తి - వినుకొండ

రైతులకు నష్టం కలిగించే విద్యుత్, విత్తన చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలో భాగంగా వినుకొండ జీవో కాపీలను సోమవారం దహనం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు సిహెచ్.సురేష్‌రాజా, ఆర్.మునివెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మికులు సంఘం నాయకులు పి.వెంకటేశ్వర్లు సిఐటియు నాయకులు కె.హనుమంతరెడ్డి, చాంద్‌బాష, సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని చేజర్ల గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి జి.పిచ్చారావు మాట్లాడుతూ రైతులపై కేంద్ర ప్రభుత్వం కక్షగట్టిందని విమర్శించారు. అనంతరం జీవో ప్రతులను దహనం చేశారు. రైతుసంఘం నాయకులు ఇ.అప్పిరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, సిహెచ్.కోటేశ్వరరావు, కొండానాయక్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వద్దేనాయక్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదల గ్రామంలో ప్రతులను దహనం చేయగా రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడారు. ప్రైవేట్ కంపెనీల దోపిడీని కొనసాగించేందుకే ఈ చట్టం తెచ్చారని, దీనివల్ల ఉత్పత్తి ఖర్చులు పెరగడంతోపాటు వ్యవసాయ సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందనీ అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.వెంకటరెడ్డి, కె.సాంబశివరావు, టి.బ్రహ్మయ్య, ఐ.సత్యనారాయణరెడ్డి, ఐ.వెంకటరెడ్డి, ఆర్.కోటయ్య, కె.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గళ్లా మాధవి వినూత్న నిరసన

కార్పొరేషన్ అధికారుల తీరుపై ఆగ్రహం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా గుంటూరు -చిలకలూరిపేట ప్రధాన రహదారిలో గుంతలు పూడ్చి పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం వినూత్నంగా నిరసన తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు కార్పొరేషన్ అధికారులు తూట్లు పొడుస్తున్నారని ఆమె మండిపడ్డారు. గత కొంత కాలంగా నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తీరుపై అసంతృప్తిగా ఉన్న ప్రతక్ష్య కార్యచర ణకు పూనుకొన్నారు. తాను చెప్పిన పనులు చేయడం లేదన్న ఆగ్రహంతో ఆమె స్వయంగా తన అనుచరులతో కలిసి ప్రధాన రహదారులపై ఉన్న గుంతలు పూడ్చి ప్రభుత్వ పెద్దల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు. పరోక్షంగా నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ తీరును తప్పుపడుతూ రహదారులలో గుంతలు పూడ్చేందుకు తన అనుచరులతో రోడ్డుపైకి రావడంపై టిడిపి సీనియర్ నేతలు ఈ అంశాన్ని సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిసింది. తాను ఎన్నిసార్లు విజ్ఞప్తులు, వినతి పత్రాలు అందజేసిన



అధికారులు ఏ కారణంతో పనులు చేయకుండా, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే లాగా ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ఆమె మండిపడ్డారు. ప్రధాన రహదారుల్లో కనీసం గుంతలు పూడ్చే ప్రయత్నం చేయకపోవటం దేనికి [illegible] అధికారులు చెప్పాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రశ్నించారు. సోమవారం గుంటూరు మస్తాన్ దర్గా వద్ద జీటీ రోడ్డులో ప్రమాదకర స్థాయిలో ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు మట్టి, ఇసుక, సిమెంట్ తీసుకువచ్చి వాటిని పూడ్చేందుకు ప్రయత్నం చేశారు. అనంతరం గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... గుంటూరు నగరానికి జీటీ రోడ్డు అత్యంత కీలకమైన ప్రధాన రహదారి అయినప్పటికీ గత సంవత్సరం నుంచి పూర్తిగా శిధిలావస్థకు చేరిందని, రోజూ వందలాది వాహనాలు, బస్సులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుండటంతో ప్రజలు తీవ్రమైన ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాట్ హోల్ ఫిల్లింగ్ కోసం ప్రభుత్వ నిధులతో ప్యాచ్ వర్క్ చేసినప్పటికీ, ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని, కొత్త రోడ్డు మంజూరు, పాట్ హోల్ ఫిల్లింగ్ కోసం ఆర్ అండ్ బి, మున్సిపల్ కార్పొరేషన్, కలెక్టర్, కమిషనర్, సీఎస్ స్థాయివరకు అనేకసార్లు వినతులు ఇచ్చినా స్పందన లేదని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా తన సొంత నిధులతో కంకర, డస్ట్ తెప్పించి గుంతలు పూడ్చే శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. తాను స్వయంగా స్కూటీపై వెళ్లినప్పుడు కూడా ఈ గుంతల వల్ల ప్రమాదానికి గురయ్యానని, ఇక సామాన్య ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. త్వరితగతిన జీటీ రోడ్డుకు పూర్తిస్థాయి శాంక్షన్ మంజూరు చేసి తారుతో నిర్మాణం చేసి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు. అధికారులు ముందుకొచ్చి బాధ్యతగా పని చేయకపోతే ఇలాగే ప్రజల తరపున తాము బరిలోకి దిగుతామని హెచ్చరించారు.



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్



ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులు



ప్రతులను దహనం చేస్తున్న రైతు సంఘం నాయకులు రైతులు

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్‌కి ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలను క్షేత్ర స్థాయిలో విభాగాధిపతులే పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం జిఎంసిలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో 33 అర్జీలు స్వీకరికరించారు. ఆయా ఫిర్యాదులను సంబంధిత విభాగాల అధికారులకు అందించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. తొలుత డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఫోన్ ద్వాఆర 26 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ(ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలి

ఎఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర మహాసభల ర్యాలీ, సభలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ఏఐఎఫ్‌టియు (న్యూ) రాష్ట్ర మహాసభల సందర్భంగా సోమవారం గుంటూరులో కార్మిక ప్రదర్శన నిర్వహించారు. స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి ప్రారంభమైన ప్రదర్శన జిన్నాటవర్, కొత్తపేట, నాజ్ సెంటర్ల మీదుగా తిరిగి వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకూ నిర్వహించారు. అనంతరం విజ్ఞాన మందిరం బళ్ళారి రాఘవ ఓపెన్ థియేటర్లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పండా అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పాలకులు కార్మిక వర్గానికి, రైతాంగానికి వ్యతిరేకంగా చట్టాలు చేస్తున్నారని వాటి రద్దు కోసం కార్మిక, కర్షకులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఏఎఫ్‌టియు (న్యూ) జాతీయ అధ్యక్షులు గుర్రం విజయ్‌కుమార్, జాతీయ నాయకులు పీకే షాహి మాట్లాడుతూ సామ్రాజ్యవాదుల, కార్పొరేట్లకు అడవుల్ని అప్పజెప్పడం కోసం ఆపరేషన్ కగార్ పేరిట ఉద్యవ ఎకారులను, గిరిజనులను చంపడాన్ని ఖండించారు. ట్రంప్ నేతత్వంలో అమెరికన్ సామ్రాజ్యవాదులు చేస్తున్న బెదిరింపులను, విధిస్తున్న సుంకాలను, పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ మారణకాం డను సమర్థిస్తున్న తీరుని ఎండ గట్టారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఝాన్సీ, ఏఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి జాస్తి కిషోర్‌బాబు, కోశాధికారి డివిఎన్ స్వామి, ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి వి.హనుమం తరావు, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు లలితకుమారి, ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎన్.వి. కృష్ణ ప్రసంగించారు.

2025 విత్తన చట్టాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - కొల్లిపర

రాష్ట్రాల హక్కులను అణగదొక్కే, ఆహార భద్రతను మరియు విత్తన స్వావలంబనను నాశనం చేసే 2025 విత్తన చట్టాన్ని ఉపసంహరించాలఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తెనాలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అతోట యాదవ పాలెం లో బిల్లు ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ భారత విత్తన రంగం పై బహుళజాతి సంస్థలు కార్పొరేట్ ఆధిపత్యం నెలకొల్పుకోవడానికి ప్రభుత్వము తీసుకొచ్చిన ప్రతికూల చటం అన్నారు. ఇది ఆహార భద్రతను విత్తన స్వావలంబన మరియు రాష్ట్రాల హక్కులను అణగదొక్కేదని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలను కార్పొరేట్ సంస్థల మార్కెట్ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు.కనుక రైతులు దీనిని వ్యతిరేకంగా ఉద్యమం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేశ బోయిన నాగపునేశరావు తులిమిలి బసవ శంకర్రావు నాగేశ్వరరావు శ్రీనివాసరావు కోటేశ్వరరావు దూళ వినయ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు గ్రామంలో వివిధ ప్రభుత్వ భూముల్లో ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్న వారందరికీ ఇళ్ళపట్టాలు ఇవ్వాలని కోరుతూ ఆత్మకూరు గ్రామంలో సిపిఎం, మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద ధర్నా జరిగింది. ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఇల్లు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని అలాగే వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకొని నివసిస్తున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు. మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, మంత్రి లోకేష్ యువగళం సందర్భంగా సీతానగరం వద్ద శిలాఫలకం కూడా వేశారని, అధికారంలోకి వచ్చి 18నెలలు అవుతున్నా నేటికీసమస్య పరిష్కారం అవ్వలేదన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ముసలి పకీరయ్య మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా శాసనసభ్యులు లోకేష్ యువగళం సందర్భంగా శిలాఫలకం వేసిమరి ప్రజలకు ఇచ్చిన 20వేల మందికి ఇళ్ల స్థలాలు 20 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని లేనియెడల ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు అనంతరం సచివాలయ సెక్రెటరీ కి మెమరాండం అందించారు కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గడ్డం అజయ్ కుమార్ చిట్టేల సీతారామాంజనేయులు ఆనందం బాబ్జి చిట్టేల గిరిధర్ రావు సురేష్ కే లక్ష్మి పులివర్తి రాజమణి కొన్నిపాటి భువనేశ్వరి గడ్డం దీప్తి షేక్ ఖాసింబి వెంగళ శేషు కుమారి ఇళ్ల పట్టాల,ఇళ్ల స్థలాల అర్జీదారులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ అన్నారు. సోమవారం పాత మంగళగిరి 23, 26 వార్డులలో సిపిఎం ఆధ్వర్యంలో ఇళ్లస్థలాల కోసం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశానికి సిపిఎం పట్టణ నాయకులు ఏం చలపతిరావు అధ్యక్ష వహించారు. అనంతరం ఇళ్లసలాల సాధన కమిటీ కన్వీనర్‌గా ఎస్ కోటేశ్వరరావు ఎన్నుకున్నారు. మంగళగిరి పట్టణంలోని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం పట్టణలోని 27, 29 వార్డుల్లో గల సచివాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, ఎం వెంకటేష్, స్థానికులు ఎస్ నాగలక్ష్మి, ఎన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒను కలిసిన యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి మండల విద్యా వనరుల కేంద్రం అధికారి డి నాగేశ్వరరావును సోమవారం ఇటీవల నూతనంగా ఎన్నికైన యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు కే వెంకటేశ్వరరావు (కె.వి.ఆర్), సత్య శివ నాగేశ్వరరావు, ఆంజనేయులు, ధనరాజ్, సహాయ కార్యదర్శి సుధారాణి, జిల్లా కౌన్సిలర్ గఫార్, గౌరవ అధ్యక్షులు వైవిఎస్ ప్రసాద్, ట్రెజరర్ బురాన్, బెనహర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి తమ వంతు కృషి, సహకారంఅందిస్తామని చెప్పారు. నూతనంగా ఎన్నికైన యుటిఎఫ్ మండలకమిటీకి ఎంఈఓ అభినందనలు తెలిపారు.

మంగళగిరిలో తెనాలి రోడ్డు విస్తరణ ఆపాలని వినతి

ప్రజాశక్తి మంగళగిరి

తెనాలి రోడ్డు విస్త రణ ఆపాలని కోరుతూ సోమవారం తెనాలి రోడ్డు నివాసితులు, చేనేత వ్యాపారులు, చిరు వ్యాపారస్తులు, అద్దెదారులు గుంటూరు జిల్లా కలెక్టర్‌ని సోమవారం కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో తెనాలి రోడ్డు బాధితులు వినతి పత్రాన్ని అందజేశారు. తెనాలి రోడ్డు ప్రజలు జీవనోపాధి కోల్పోకుండా, నిరాశ్రయులు కాకుండా రక్షించాలని, 60 అడుగుల రోడ్ విస్తరణను ఆపాలని, ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా తీసుకువచ్చిన గెజిట్ నెం 581 28-08-2025 ను రద్దు చేయాలని వినతి పత్రంలో కోరారు.

అసంపూర్తిగా ఉన్న పనులపై నివేదికివ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులపై వార్డుల వారీగా సమగ్ర నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నవభారత్ నగర్, ఎస్వీఎన్ కాలనీ, గోరంట్ల, మేరీ ప్రియ నగర్, కాకానిరోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పార్కుల అభివృద్ధి, సిసి రోడ్లు, డ్రైన్ల వంటి పలు అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ ద్వారా కాంట్రాక్టులు దక్కించుకొని, ఆయా పనులను కొంత మేర చేసి, అసంపూర్తిగా వదిలివేస్తున్నారని, దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి తెస్తున్నారన్నారు. అసంపూర్తి పనులు చేసిన కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలు తీసుకోవడంలో ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్‌విఎన్ కాలనీ పార్క్‌లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఎక్విప్‌మెంట్ మరమ్మతు చేపట్టి, ఫాగింగ్ చేపట్టాలన్నారు. మేరి ప్రియ నగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో జాప్యంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. పర్యటనలోన కార్పొరేటర్ వి.శ్రీరాం ప్రసాద్, డిఈఈలు కళ్యాణరావు, వెంకటరమణ, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి సిబ్బందిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిహెచ్‌సి సిబ్బందిని సస్పెండ్ చేయటం సరికాదని ఎపిఎన్‌జిఒ నాయకులు అన్నారు. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్‌కు అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ సస్పెండ్ చేసిన 12 మందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కమిషనర్ నవంబర్ 3న సాయంత్రం 5.30 గంటలకు తనిఖీకి వచ్చినప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలుపులు వేసి ఉన్నాయనే కారణం చూసి సస్పెండ్ చేయటం ఆనాలోచిత చర్య అని అన్నారు. సస్పెండ్ ఉత్తర్వులను రద్దుచేసి, ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారన్నారు. వైద్యశాఖ ఉద్యోగులకు సరైన రక్షణ సదుపాయాలు లేకుండా రాత్రిపూట విధులు నిర్వహించమని ఆదేశాలు జారీ చేయటం ఇబ్బందికరమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రాత్రిపూట విధులు నిర్వహించే స్టాఫ్ నర్సులకు తగిన రక్షణ కల్పించాలని కోరారు. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ, జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు మర్లపాటి రామకృష్ణ పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. స్థానిక మాడా కళ్యాణ మండపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యూనియన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. నూతన ఎన్నికైన కార్యవర్గ సభ్యులచేత ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం పేదలకు ఉచిత దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని మండలాల్లో పౌర హక్కుల దినం జరపాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రతినెల పౌర హక్కుల దినం జరపాలని కోరుతూ గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాకు వినతిపత్రం అందజేశారు. ఏపి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, పిడిఎం రాష్ట్ర నాయకులు షేక్ మస్తాన్వలి, ఏఐవైఎఫ్ నాయకులు రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంపన్నుల భాగస్వామ్యంతో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభుత్వం.. ప్రజలు.. స్వచ్ఛంద సంస్థల సహకారంతో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లోనూ సంపన్నులు భాగస్వాములు కావాలని, పేదల జీవితాల్ని నిలబెట్టడంతో పాటు సమాజనిర్మాణంలోనూ వారు తమ దైన ముద్ర వేయాలని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పమిడి శేషమ్మ వర్ధంతి సందర్భంగా ప్రముఖ వైద్యురాలు కందిమళ్ల జయమ్మ సహకారంతో మురికిపూడి గ్రామ ఆశ్రమంలో సోమవారం మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఒయాసిస్ అధ్యక్షురాలు కందిమల్ల జయమ్మ, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మద్దూరి వీర రెడ్డి, గట్టినేని రమేష్ , కరణం విజయ, దండా గోపి, కందిమల్ల నారాయణ మూర్తి, పి. రమాదేవి, కోలా విజయ లక్ష్మీ, ఒయాసిస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - పెదకూరపాడు

గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. మండలంలోని లగడపాడు గ్రామంలో సోమవారం ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్ కార్యక్రమంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్నవారికి సంక్షేమ పథకాలతో పాటు వారి వ్యక్తిగత సమస్యలు కూడా పరిష్కరిస్తామన్నారు. అందుకు అందరూ సహకరించాలన్నారు. పెన్షన్లు, భూ సమస్యలు, ఇళ్ల స్థలాలు కావాలని దరఖాస్తులు ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధనలక్ష్మి, ఎంపీడీవో సాయి లీల, మండలాధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు ఐదు అర్జీలు

ప్రజాశక్తిా మాచర్ల రూరల్

మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఐదు అర్జీలు వచ్చినట్లు తహసిల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. అర్జీలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. మాచర్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు ఉంటే పీజీఆర్ఎస్ వేదిక ద్వారా ఫిర్యాదులు అందజేయవచ్చని సూచించారు.

పిజిఆర్ఎస్‌కు 134 అర్జీలు



దివ్యాంగుని సమస్య తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్


ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి 134 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ద అష్టి పెట్టి పని చేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో దివ్యాంగుల పరిస్థితి గమనించిన జిల్లా కలెక్టర్ క అతిక శుక్లా నేరుగా వారి వద్దకు వచ్చి అర్జీలు స్వీకరించారు. ఈ సందరగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగుల హక్కుల చట్టం, 2016 సంవత్సరానికి సంబంధించిన పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆవిష్కరించారు.

ఉల్లాసంగా పల్నాడు జూనియర్ కాలేజీ ఫేర్ వెల్ డే

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక నరిశెట్టి కళ్యాణ మండపంలో పల్నాడు జూనియర్ కాలేజీ ఫేర్ వెల్ డే కార్యక్రమం సోమవారం ఉత్సాహభరిత వాతావరణం ఉల్లాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ పఠాన్ నాగుర్ వలి మాట్లాడుతూ చెడు ఆలోచనలకు దూరంగా ఉండి, స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని, వాటిని సాధించేందుకు కష్టపడాలన్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ శివ భాస్కర్, మంత్రి వెంకటనారాయణ, డైరెక్టర్ మస్తాన్ వలి, ఆంజనేయ శాస్త్రిలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధ్యాపకులు



మాట్లాడుతున్న ఏవో పాపకుమారి

పంట కోత ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మండలం వ్యవసాయ అధికారి కార్యాలయంలో పంట కోత ప్రయోగాలపై గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏవో పాపకుమారి, డివిజనల్ డివైస్ఓ ఆయుబు, మండల ఏఎస్ఓ ప్రభాకర్ మాట్లాడుతూ కోత ప్రయోగములు ఎలా నిర్వహించాలి, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. పంటకోత ప్రయోగములు చేయడం వలన దిగుబడి అంచనా వేయవచ్చని, పంట నష్ట పరిహారం కూడా పంట కోత ప్రయోగం మీద ఆధారపడి ఉంటాయని తెలిపారు.. గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు తప్పనిసరిగా పంటకోత ప్రయోగములు ఇన్ టైంలో పూర్తిచేయాలని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి బి. చౌదరి గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గైడ్‌లు అందజేత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఆర్‌విఎస్‌సివిఎస్ హైస్కూల్, శార దా జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల, మరియు సుగాలి కాల నీలోని పాఠ శాలలో పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థిని విద్యా ర్థులకు అవసరమయ్యే గైడ్‌లు, పరీక్ష సామాగ్రిని విద్యార్థులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్‌ఎం ఉప్పలపాటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఎప్పుడో మా స్కూల్‌లో చదువుకున్న విద్యార్థులు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఇలాంటి కార్యక్రమాలు చేయటం చాలా గర్వంగా వుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, 1997 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



డాక్టర్‌తో విద్యార్థి తల్లిదండ్రులు

శకుంతల హాస్పిటల్‌లో అరుదైన చికిత్స

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పది రూపాయల నాణెం మింగి అస్వస్థతకు గురైన బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం చవిటిపాలెం గ్రామానికి చెందిన చిన్నారికి నిర్వహించిన అరుదైన చికిత్సకు నరసరావుపేట లోని శకుంతల జనరల్ & గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పిటల్ వేదికగా నిలిచింది. హాస్పిటల్ అధినేత డాక్టర్ ఐలా శ్రీనివాస్ మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థిని విహార యాత్రలో ఆడుకుంటూ పొరపాటున పది రూపాయల నాణ్యం మింగడంతో స్వల్ప అస్వస్థతకు గురైంది. తల్లిదండ్రులు అంకురాజు, ఏసమ్మలు తమను సంప్రదించగా ప్రాథమిక పరీక్షలలో నాణెం మింగినట్లు గుర్తించి ఎండోస్కోపీ ద్వారా ఎటువంటి కొత్త కుట్లు లేకుండా విద్యార్థిని కడుపులో ఇరుక్కున్న బయటికి తీశామన్నారు.

రేపటి నుంచి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - విజయపురిసౌత్



డాక్టర్ సుధాకర్, దివ్యతేజోమూర్తి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ వి.దివ్య తేజో మూర్తి సమన్వయంతో ఈనెల 10 నుండి 16వ తేదీ వరకు బ్రహ్మానందాపురం తండా గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించనునాన్నారు. శిబిరంలో, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నుండి 50 ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లను ప్రత్యేకంగా ఎంపిక చేశారు. ప్రొఫెసర్ వి . దివ్య తేజో మూర్తి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ సమయాన్ని సమాజానికి అంకితం చేస్తే, వారి సేవలు గ్రామ అభివృద్ధిలో, సామాజిక సౌహార్ధం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తారని అని చెప్పారు. వాలంటీర్లు గ్రామంలోని ప్రజలతో కలిసి అనేక శుభప్రవర్తనలకు ఆధారభూతంగా నిలబడతారని, గ్రామ అభివ అద్ధికి ఈ శిబిరం గణనీయమైన మార్పును తీసుకురాబోతుందని డాక్టర్ సుధాకర్ తెలిపారు.

ఆత్మ సౌజన్యంతో రైతులకు అవగాహన

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని లగడపాడు గ్రామంలో రబీ పంటలలో కలుపు యాజమాన్యం పై రైతులకు ఆత్మ సౌజన్యంతో సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రబీలో శనగ,మొక్కజన్న పంటలు లో ప్రి ఎమర్జెన్స్, పోస్ట్ ఎమర్జెన్స్ రసాయన కలుపు మందులు, వినియోగించే విధానం పై రైతులకు కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య, గ్రామ ఉద్యాన శాఖ అధికారి షేక్ హసన్ బాజీ,గ్రామ రైతులు పాల్గొన్నారు.



ఆందోళనలో పాల్గొన్న వృద్ధ రైతు, కుటుంబ సభ్యులు

మీ పొలం ఆన్‌లైన్‌లో ఉందో లేదో చూసుకోండి?

రెండోవ రోజు నిరసన దీక్షలో రైతు కుటుంబం ఆవేదన

ప్రజాశక్తి - రాజుపాలెం

మీ పొలం, మీ పేరు మీద ఆన్‌లైన్‌లో ఉందో.? లేదో.? చూసుకోండి.ఏ రైతుకి మా లాంటి దుస్థితి ఎవరికి రాకూడదు అని బాధిత వృద్ధ రైతు జంగం నల కోటయ్య కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రాజుపాలెం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెండో రోజు తన పొలం తనపై ఆన్‌లైన్‌లో చేర్చాలని 85 ఏళ్ల వృద్ధ రైతు కుటుంబ సభ్యులతో కలిసి నిరసనకు దిగారు. నిరసనకు దిగిన కొద్ది సేపటికి స్థానిక ఎస్ఐ మణికృష్ణ శిబిరానికి వచ్చి దీక్షకు గల కారణాలు తెలుసుకున్నారు. కోటయ్య కుటుంబ సభ్యులను తీసుకుని తహశీల్దార్ సరోజ ఛాంబర్‌లోకి వెళ్లారు. సమస్యని ఉన్నతాధికారుల దృష్టికి తీసకెళ్తామని, దీక్ష విరమించాలని సూచించే క్రమంలో స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయం నుంచి పిలుపు రావడంతో తాత్కాలికంగా నిరసన దీక్ష విరమించి సత్తెనపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్తున్నామని కుమారుడు జంగం సుబ్రమణ్యం తెలిపారు.

సీపీఎస్ కన్వీనర్‌గా జెల్డి విజయప్రసాద్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎస్టీయు పల్నాడు జిల్లా సీపీఎస్ విభాగం కన్వీనర్‌గా సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జెల్డి విజయప్రసాద్ ఎన్నికయ్యారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట ఎస్ ఎస్ ఎన్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం జరిగిన ఎస్టీయు జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఈ నియామకం జరిగింది. తన నియామకానికి సహకరించిన ఆర్థిక కార్యదర్శి సీహెచ్. జోసెఫ్ సుధీర్ బాబు కు, పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎల్.వి.రామిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - దుర్గి

సత్యసాయి సేవసమితి ద్వారా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను అందించిన, స్వర్గీయ నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ సేవలు మరువలేనివని, సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అక్కినేని అనిల్, సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపల్ వై.రమాదేవి అన్నారు. సోమవారం లక్ష్మీ ప్రసాద్ నాలుగో వర్ధంతి కార్యక్రమం స్థానిక శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో ఘనంగా నిర్వహించారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్లకు చెందిన డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో విజయపురిసౌత్‌లో సోమవారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరానికి వచ్చిన 51 మందికి వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 4 గురికి పొరలు, 6 గురికి శుక్లాలు, 8 మందికి రెటీనా సమస్య ఉన్నట్లు తెలిపారు. 23 మందికి కళ్ళద్దాలు ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి కౌన్సిలర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
మంగళవారం 9 డిసెంబర్ 2025

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - పొన్నూరు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని, బాల బాలికల బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని నండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జి.మనోరమ అన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన "బాల వివాహ ముక్తి భారత్" 100 రోజుల ఇంటెన్సివ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ ట్రస్ట్(క్రాఫ్ట్) ఆధ్వర్యంలో సోమవారం బాల్య వివాహాల నిర్మూలనకు మండల పరిధిలోని నండూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బాల్యవివాహ వివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. క్రాఫ్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ డి. అక్కయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలనకు నడుం బిగించి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ కె.సౌజన్య, వెల్ఫేర్ అసిస్టెంట్ కె.గోపి, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు



నీటిబోరును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల

గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - చేబ్రోలు

గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. మండలంలోని శేకూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం ఆయన శకుంస్థాన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి శ్యామల, పంచాయతీ కార్యదర్శి బి.ప్రశాంతి, ఎంపీడీవో టి.ఓ.హరిణి, డిప్యూటీ ఎంపీడీవో ఎం.రవిశంకర్, సచివాలయ సిబ్బంది, గ్రామ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె.ఎస్.లక్ష్మణరావు

ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలి : కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు తెలిపారు. నారాకోడూ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుఎం.ఏడుకొండలు అధ్యక్షతన నార్త్ అమెరికన్ తెలుగు సొసైటీ సహకారంతో ఎన్ఎంఎంఎస్, ఐఎఎస్ ఓరియంటేషన్ మెటీరియల్‌ను సోమవారం పరిశీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మణరావు మాట్లాడుతూ కష్టపడి చదవాలనే ఆసక్తి వున్న విద్యార్థులు సివిల్ సర్వీస్‌కి ప్రణాళిక బద్ధంగా ప్రీపేర్ కావాలన్నారు. కార్యక్రమంలో నాట్స్ ప్రతినిధులు చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, ప్రెసిడెంట్ ఎం.శ్రీహరి, ఇసీ ఎం.కిరణ్, మెంబర్స్ ఎం.వెంకట్ చైతన్య మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు మెటీరియల్ బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ వి.గోపీనాథ్ ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర్లు డి.విజశ్రీనివాస్, సి హెచ్. నాగేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

జననీ మిత్ర యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక గణపతి నగర్‌లోని ఇందిరా నగర్ యూపీహెచ్సీలో ఏఐ అండ్ మెడ్ టెక్ అలయన్స్ ఫౌండేషన్, ఆసియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ రూపొందించిన జననీ మిత్ర యాప్‌పై సోమవారం ఏఎన్ఎంలు, ఆశాలకు అవగాహన కల్పించారు. ఇందిరా నగర్, మార్కండేయ కాలనీ, కుప్పరావు కాలనీలకు చెందిన ఏఎన్ఎంలు, ఆశాలు హాజరై యాప్‌పై శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్, మెటర్నల్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ శిరీష, డీపీఎమ్ఓ డాక్టం కె.సుజాత, డీపీహెచ్ఎన్ఓ డాక్టర్ ప్రియాంక, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష, ఏఐఎం ఫౌండేషన్ అండ్ ఏఐజి హాస్పిటల్ ప్రతినిధులు సూర్య, మణికంఠ పాల్గొన్నారు.



బీరువాలు

బీరువాలు బహూకరణ

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి ఎంపీపీ ఎస్ మెయిన్ పాఠశాలకు వై మోహన్ రావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కోడలు సాయి సూరజ్, రమ్య 16000 విలువచేసే రెండు బీరువాలను సోమవారం అందజేశారు. బీరువాలు అందజేసిన సూరజ్, రమ్య లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వరరావు (కెవిఆర్) అభినందనలు తెలిపారు.

13, 14 తేదీల్లో రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

45వ రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలు పెదనందిపాడు మండలం పాలపర్రు గ్రామంలో ఈనెల 13, 14వ తేదీలలో నిర్వహిస్తున్న ఈవెంట్ జాయింట్ సెక్రెటరీ చెన్నుపాటి శివ నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. పోటీలు 30 సంవత్సరాల నుంచి 90 సంవత్సరాల వరకు ఉన్న పురుషులు, మహిళ క్రీడాకారులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. హైకోర్టు జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాదు, విజ్ఞాన్ సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, మాజీ బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్, పారా ఒలింపియన్ ఎమ్మెస్ దీప్తి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్‌లు పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ముద్దన శ్రీనివాసరావు, పిఈటి సత్యన్నారాయణ, గుంటూరు జిల్లా సెక్రటరీ గణేశుని రాంబాబు, పూర్వ విద్యార్థులు చుండూరి నాగ శ్రీనివాసరావు, దొప్పలపూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాతూరి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పెదవడ్లపూడి శివాలయం సెంటర్లో కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బీజేపీ రాష్ట్ర ప్రొటోకాల్ ఇన్‌చార్జి, మాజీ జడ్‌పి చైర్మన్ పాతూరి నాగభూషణం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌తో కలసి పాతూరి నాగభూషణం నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు. మాధవ్ మాట్లాడారు. పాతూరి నాగభూషణం జన్మదినోత్సవ సంబరాలు ఇంత జనం మధ్య చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామినేని ఫౌండేషన్ చైర్మన్ రామినేని ధర్మ ప్రచారక్, మాజీ సర్పంచ్ పాతూరి సుధారాణి, గోమాత- గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర నాయకులు రమేష్ నాయుడు, కూటమి నాయకులు అన్నే శరత్, చల్లపల్లి కిరణ్, గడ్డిపాటి సాంబశివరావు, యువరాణి, వాసం శ్రీనివాసరావు జవ్వాది అమ్మయ్య చౌదరి, జి.సాంబశివరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎంలో కెమికల్ బయాలజీపై అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం అధ్వర్యంలో సోమవారం ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ కెమికల్ బయాలజీ అంశంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి పేరున్న శాస్త్రవేత్తలు, పరిశోధనా రంగ నిపుణులు, యంగ్ స్కాలర్స్ హాజరయ్యారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ సదస్సును ప్రారంభించి శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ స్కూల్ డీన్ డాక్టర్ సీవీ టామి, యూనివర్సిటీ రీసెర్స్ డీన్ డాక్టర్ రంజిత్ థాపా మాట్లాడారు. సదస్సులో కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ సభ్యసాచి చక్రవర్తి, కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ ఎల్లి పెల్లి సతీష్, డాక్టర్ రాజసాండ్యన్, బెంగళూరు ఐఐఎస్సీ నుంచి విచ్చేసిన ప్రొఫెసర్ రాఘవన్ వరదరాజన్, ప్రొఫెసర్ హరినాథ్, ప్రొఫెసర్ సోను వేణుగోపాలరావు, డాక్టర్ వెంకట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కు కలిసి పని చేయడమే లక్ష్యమని డిఎస్పి బి.జనార్ధన్ రావు చెప్పారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం కమిషనర్ జె.రామ అప్పలనాయుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. పురపాలక సంఘ పరిధిలో ఖాళీ స్థలాలు, పాఠశాల భవనాలు, సామాజిక భవనాలు, స్మశాన వాటికలు, పార్కులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకునేందుకే సమావేశం నిర్వహించినట్లు కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమంలో వార్డు మహిళా కార్యదర్శిలు, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు, వార్డ్ రెవెన్యూ కార్యదర్శిలు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి, సీఐలు వి.మల్లికార్జునరావు, రాముల నాయక్, ఎస్.సాంబశివరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పిజిఆర్ఎస్‌కు 25 అర్జీలు

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గన్న ధూళిపాళ్ళ . మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గన్నారు . ప్రజల నుండి వచ్చిన 25 అర్జీలను పరిశీలించిన ఆయన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబధిత అధికారులను ఆదేశించారు . ప్రజల సమస్యలను పరిష్కరించుటలో అలసత్వం వహించొద్దని , నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి పార్టీల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటిపై పడ్డ కొండ రాయి

ప్రజాశక్తి- తాడేపల్లి

ఉండవల్లిలో కొండపై నుండి రాత్రి ఒక ఇంట్లోకి పెద్ద బండరాయి దొర్లిపట్టంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చు కున్నారు. కొండ పైనుండి ఎప్పుడు ఏమి పడతాయని అంటూ బిక్కు బిక్కుమంటున్న ఉండవల్లి గ్రామస్తులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం గడుపు తున్నారు. పగలూ రాత్రి తేడా లేకుండా గ్రావెల్ తరలిస్తున్నారు,గ్రామం నిండా దుమ్ము ధూళి, రాత్రులు పెద్ద ఎత్తున లారీలు, శబ్దాలతో ఇబ్బందులతో పాటు భయాందోళనలకు గురవుతున్నారు.

విఆర్‌కు పొన్నూరు రూరల్ ఎస్ఐ

ప్రజాశక్తి - పొన్నూరు

గుంటూరు జిల్లా పొన్నూరు రూరల్ ఎస్సై కిరణ్ బాబు ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం వి ఆర్ కు అటాచ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులకు సహకరిస్తున్నారని ఫిర్యాదుల నేపథ్యంలో వి ఆర్ కు పంపినట్లు తెలిసింది. ఆదివారం పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు కానిస్టేబుల్స్‌ని సస్పెండ్ చేసిన విషయం విధితమే.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

370వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్టపరంగా తమకు రావాల్సి బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 370 రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఏనుగుల రమాదేవి, ఎదులమూడి శారమ్మ, మల్లె శివకుమారి, షేక్ ఈమంభి, తుపాకుల దుర్గాభవాని కూర్చున్నారు కూర్చు న్నారు. దీక్షలను కె.స్టీవెన్ ప్రారంభించారు. కార్యక్రమంలో వై.సాంబశివరావు, సుభాని, రిబ్కా, నాగమల్లీశ్వరి, వి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలని తహశీల్దార్ గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్‌కు మూడు అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎంపిడిఓ అత్తోట దీప్తి, ఎం.ఈ.ఓ లు మేకల లక్ష్మీ నారాయణ, వి.జయంతిబాబు, మండల వ్యవసాయ అధికారి సుధీర్ బాబు, ఇరిగేషన్ ఎఈ సిహెచ్ శివరామకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారిణి శ్రీనిత్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ అనూష, శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ వెంకటలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో

స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆరు అర్జీలు దాఖలయ్యాయి. డివిజన్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి రెవెన్యూ విభాగానికి సంబంధించి రెండు, సివిల్ సప్లై, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపాలిటీ విభాగాలకు సంబంధించి ఒక్కో అర్జీ చొప్పున దాఖలయ్యాయి. అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు పంపనున్నట్లు సబ్ కలెక్టర్ సంజనా సింహ వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ జె. రామ అప్పలనాయుడు, మేనేజర్ విల్సన్, రెవెన్యూ ఆఫీసర్ రాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పర్యావరణ పరిరక్షణ నా బాధ్యత అనే అంశంపై నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పట్టణానికి చెందిన కొడాలి వీరయ్య ఎడ్యుకేషనల్ అకాడమీ కార్యదర్శి వాసిరెడ్డి ప్రియ భాంధవి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో పట్టణంలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు డిసెంబర్ 10న పట్టణ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో నిర్వహించబోయే కార్యక్రమంలో నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ వసంత లక్ష్మి, చిత్రలేఖనోపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్, సిహెచ్ శ్రీదేవి, ఎన్.మహేష్, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పుప్పాల కోటేశ్వరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం స్థానిక వైష్ణవి కళ్యాణ మండపం ఎదురు వీధిలో సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పుప్పాల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా వుద్దరాజు పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శిగా గోలి బాలమోహనరావు, సంయుక్త కార్యదర్శులుగా డోకుపర్తి నరేంద్ర, ధర్నాసి వెంకట రమణ, కోశాధికారిగా తిరువీధుల నరసింహమూర్తి నియమితులయ్యారు. అలాగే, మరో 12మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.



ఎంఇఒకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకుల

ఉపాధ్యాయుల ఇన్‌కంట్యాక్స్ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు గుంటూరు ఎంఇఒ ఖుద్దూస్‌కు యుటిఎఫ్ నగర నాయకులు సోమవారం వివిధ సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పులో ఉపాధ్యాయులు ఇన్‌కం ట్యాక్స్ టిడిఎస్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, సర్వీసు రిజిస్టర్ అప్‌డేట్ చేయాలని కోరారు. ఉపాధ్యాయులు ఇన్‌కం ట్యాక్స్ నోటీసులు రావటంపై ఆందోళనగా ఉన్నారని తెలిపారు. ఇంకా అనేక సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఎంఇఒను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి బి.ప్రసాద్, కోటిరెడ్డి, నగర శాఖ బాధ్యులు కె.వెంకటేశ్వరరావు, షేక్.రెహమాన్, ఎన్.వి.శివరామిరెడ్డి, బి.నరసింహారావు, షేక్.బాజీబాబా, మరియన్న, డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సెక్రెటరి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఆర్‌విఆర్ జెసిలో 7న రూపజ్ఞ ప్రోటోటైప్ ఛాలెంజ్

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో జనవరి 7న రూపజ్ఞ-2026 జాతీయ స్థాయి ప్రోటోటైప్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి ఇది మంచి వేదికని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ రూపజ్ఞ పోస్టర్, వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. బయోమెడికల్, ఐఒటి, అగ్రిటెక్ విభాగాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని, విజేతలకు రూ.1 లక్ష నగదు బహుమతులు ఉంటాయని రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. ఉత్తమ ప్రాజెక్టులకు కళాశాల ఐటిబిఐ నుండి డిఎస్‌టి నిధుల ద్వారా రూ.10 లక్షల వరకూ ఇగ్నిషన్ గ్రాంట్ అందించనున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే వారు కళాశాల ప్రత్యేక వెబ్‌సైట్ https//rvrjcce.ac.in/rjen-est/rupajna.html ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో విజ్ఞాపనలు పరిష్కరిస్తాం

జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



నిర్ణీత సమయంలో విజ్ఞాపనలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదుల స్వీకరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడు తూ నిర్దేశిత గడువులోగా విజ్ఞాపనలను పరిష్కరించాలన్నారు. ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, పలు మోసాలకు సంబంధించిన సమస్యలు, బెదిరింపులు, ఆక్రమణలు వంటి పలు అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు పోలీస్ అధికారులకు అందజేయగా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని పరిష్కరించే పోలీస్ అధికారులకు పంపినట్టు ఆయన తెలిపారు. మహిళలు, వృద్ధులకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో విచారణ వేగవంత చేసి, చట్ట ప్రకారం వారికి న్యాయం చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, సాధ్యమైనంత వరకు చట్ట పరిధిలో ప్రతి ఫిర్యాదును పరిష్కరించడానికి చూస్తు న్నామని, జిల్లా కేంద్రంలో సిఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ సెల్ ద్వారా ప్రతి సోమవారం వస్తున్న ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్లకు ఆన్లైన్ ద్వారా పంపించి, అక్కడికక్కడే ప్రజలకు నిర్ధారణ పత్రం అందిస్తున్నామని, అదే విధంగా సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడానికి వారు తీసుకున్న చర్యల గురించి కూడా నివేదిక కోరుతున్నామని ఎస్పీ తెలిపారు. ఫిర్యాదు దారుల్లో ముసలి వారు, వీల్ చైర్ లో ఉన్నవారు, నడవలేని వారి వద్దకు సిసిఎస్ డిఎస్పీ మధుసూదన్ రావు నేరుగా వెళ్లి, వారి ఫిర్యాదులు స్వీకరించారు. అదనపు ఎస్‌పి రమణమూర్తి, డిఎస్‌పి లు బెల్లం శ్రీనివాసు, శ్రీనివాసరెడ్డి, మధుసూదనరావు, సిఐ బిలాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 351 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో 351 అర్జీలు అందాయి. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులు ప్రతి అర్జీని విధిగా పరిశీలించి తగిన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్‌లు గంగరాజు, లక్ష్మికుమారి, శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



నల్లమడ వాగు బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

పెదనందిపాడు గ్రామంలో గత 40 సంవత్సరాలుగా నల్లమడ వాగు సమీపంలోని ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నిరుపేదలకు ప్రభుత్వ హామీ ప్రకారం ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు కోరారు. బాధితులు, సిపిఎం నాయకులు సోమవారం కలెక్టర్‌కు అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇటీవల మొంథా తుపాను సందర్భంగా పెద్ద ఎత్తున నీరు ఇళ్లలోకి రావటంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించారన్నారు. అధిక వర్షాలు ఎప్పుడు వచ్చినా ఇళ్లలోకి నీరు వస్తుందన్నారు. తుపాను సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు వీరికి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కావున ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్కరికీ 3 సెంట్లు ఇవ్వాలని, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. వీరు నివశిస్తున్న ప్రాంతంలో రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేని వారికి మంజూరు చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు డి.రమేష్‌బాబు, జంపని రామారావు, బాధితులు వి.మహాలక్ష్మి, పి.లక్ష్మీ, శివలీల తదితరులున్నారు.





వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విభిన్న ప్రతిభావంతుల ఆదరణ సేవా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు అర్జీ అందచేశారు. ముఖ్యంగా వికలాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రతి నెలా 4వ శనివారం నిర్వహిస్తామని చెప్పారు. అలాగే గుంటూరు టిడ్కో ఇళ్లలో వికలాంగులు నివాసం ఉంటున్నారని, రోడ్లు సరిగా లేక రాకపోకలు ఇబ్బంది అవుతుందని, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో శివప్రసాద్, ఎస్.బ్రహ్మయ్య తదితరులున్నారు.

సిసి డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలి...

తాడికొండ మండలం, లాం గ్రామంలోని 6, 7 వార్డులలోని సిసి డ్రైన్ నిర్మాణం చేస్తామని 6 నెలల క్రితం కచ్చా డ్రైన్ గుంటలు తీసినా ఇంత వరకూ ఎలాంటి చర్యలూ తీసుకోలేదని, దీని వల్ల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు అర్జీ అందచేశారు. ఆ గుంటల ద్వారా మురుగునీరు ఏర్పడి విషజ్వరాలు వచ్చి ఆసుపత్రిపాలవుతున్నామని తెలిపారు. చిన్న పిల్లలు, ముసలి వారు ఆ గుంటలను దాటానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆ గుంటల్లో తవ్వి తీసిన మట్టిని సర్పంచ్, కార్యదర్శి అమ్ముకొని అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. ఆ విషయం గురించి అడిగితే ఇద్దరూ కలిసి భౌతిక దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. తక్షణమే విచారణ జరిపి వారిపై చర్యలు



తీసుకోవాలని, సిసి డ్రైన్ నిర్మాణం చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో జాన్‌సైదా, షేక్.బాజీ, సుబాని, తదితరులున్నారు.

అంగన్వాడిల సమస్యలను పరిష్కరించాలి

పెదకాకాని మండలంలోని అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.శివాజీ గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.7వేలు జీతమే ఇస్తున్నారని, కానీ ఆన్‌లైన్‌లో రూ.10వేలు ఇస్తున్నట్లు చూపిస్తున్నందు వల్ల సంక్షేమ పథకాలు కోల్పోతున్నారని తెలిపారు. సరిచేయాలని అనేకసార్లు సచివాలయాల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీని వల్ల ప్రతి నెలా కరెంటు బిల్లులు చెల్లించాల్సి వస్తుందన్నారు. అమ్మఒడి పథకం కూడా వర్తించట్లేదన్నారు. కావున ఆయా సమస్యలు పరిష్కరించాలని కోరారు.

రవాణా శాఖలో అవినీతిని అరికట్టాలి

జిల్లా రవాఖలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి శివాజీ అర్జీ అందచేశారు. జిల్లాలో ఆటో, లారీ, కారు, జీబు, టాటా మ్యాజిక్ అంబులెన్స్ ట్రాన్స్‌పోర్ట్, నాన్‌ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్లు, ట్రాన్స్‌ఫర్‌లు, ఫిట్నెస్‌లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు మంజూరు చేయడం, లైసెన్సులు రెన్యువల్ చేయటం పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని, ఈ క్రమంలో ప్రభుత్వానికి చెల్లించే చలానా కంటే అనధికారికంగా ప్రవేటు వారి ద్వారా జరిగే అవినీతిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

స్క్రబ్ టైఫస్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో స్క్రబ్ టైఫస్ జ్వరాల వలన మరణాలు సంభవించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వైద్య ఆరోగ్యశాఖ ను సమన్వయం చేసుకుంటూ పంచాయతీ, రెవెన్యూ శాఖలు ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా స్క్రబ్ టైఫస్ జ్వరాల నివారణ, ముందస్తు జాగ్రత్త చర్యలు, హౌసింగ్, ఉపాధి హామీ పథకం పనులు, గ్రామ వార్డు సచివాలయ సేవలు తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పీహెచ్‌సి వైద్యులు. ఎంపీడీవోలు, తహాశీల్దార్లు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో చిగ్గర్‌మైట్ (కీటకం) కుట్టడం వల్ల స్క్రబ్‌టైఫస్ జ్వరాల వస్తాయని, గత కొన్ని సంవత్సరాలుగా ఈజ్వరాలు నమోదు అవుతున్నా, ప్రస్తుతం దీని వలన తీవ్ర అనారోగ్యం, మరణాలకు దారి తీస్తుందని చెప్పారు. దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల పక్కనే నివపించే వారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని, చిన్న నల్లమచ్చ (దద్దురు మాదిరిగా) శరీరంపై కనిపించి, జ్వరం వచ్చినట్లయితే స్క్రబ్‌టైపస్‌గా అనుమానించవచ్చని తెలిపారు. జ్వరం వచ్చి మూడు రోజుల వరకు తగ్గకుంటే జీజీహెచ్‌కు వచ్చి రక్త పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ జ్వరాలకు ఉపయోగించే మందులు ఉప ఆరోగ్య కేంద్రాల్లో (హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ జ్వరాలపై పూర్తిస్థాయిలో ప్రజలు అవగాహన కలిగించేలా గ్రామాల్లో సచివాలయ ఉద్యోగుల ద్వారా విస్తత స్థాయిలో ప్రచారం కల్పించేలా ఎంపీడీవోలు పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో గహ నిర్మాణానికి సంబంధించి గతంలో లే అవుట్లలో ఆప్షన్ 3లో ఇళ్ళు నిర్మించిన కాంట్రాక్టుర్ల పనులను పరిశీలించి డీవియేషన్లు ఉంటే వాటిని సరిచేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించని కాంట్రాక్టర్లపై చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద 3డీ మోడల్ లో గహాల నిర్మాణానికి అనువుగా ఉన్న లేఔట్లను గుర్తించాలన్నారు. ఉపాది హామీ పనులుపై సమీక్షించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి, జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు, సీపిఓ శేషశ్రీ, జిల్లా హౌసింగ్ పీడీ ప్రసాదు, డ్వామా పీడి శంకర్ పాల్గొన్నారు.